# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 200 | బుధవారం 16-07-2025 | పేజీలు : 12 | వెల-3




## అమిత్ షాను కలిసిన సీఎం

- ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన
- అమిత్ షాతో సమావేశం
- ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొంటున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. ఈ భేటీ సందరరేగా, చంద్రబాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివ ృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి చెప్పారు.

# సీమకు జలసిరులు



- హంద్రీనీవా ఫేజ్-1 కాలువల సామర్థ్యం పెంపు
- శరవేగంగా పనులు పూర్తి
- 100 రోజుల్లోనే కాలువ విస్తరణ

హంద్రీనీవా ఫేజ్-1 కాలువల సామర్థ్యం పెంపుతో రాయలసీమలో తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ఈ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి చరిత్ర స ృష్టించింది. కూటమి ప్రభుత్వం తీసుకున్న వేగవంతమైన నిర?యాలు, చూపిన చొరవ ఫలితంగా రాయలసీమకు జలసిరులు అందనున్నాయి. హంద్రీనీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు విజయవంతంగా పూర్తి కావడంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం అయ్యేందుకు మార్గం సుగమం అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 17వ తేదీన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వంద రోజుల్లోనే ఈ కాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని పూర్తి చేసింది.



## 114 ఏళ్ల మారథాన్ పరుగుల వీరుడు రోడ్డు ప్రమాదంలో మృతి



## ఇష్టానుసారం ఇసుక డ్రెడ్జింగ్

- ఇటీవల పోలీసులు పట్టుకున్న డ్రెడ్జింగ్ బోట్లు
- అధికారులకు కానరాదు
- పట్టుకున్నా కేసు నమోదు కాదు
- అధికారుల మధ్య లేని సమన్వయం
- ఆర్‌కే కనుసన్నల్లోనే దందా
- అందరికీ మామూళ్లే

గోదాట్లో ఏం జరుగుతుందనేది జనమెరిగిన సత్యమే.. అయినా మన అధికారులు మాత్రం దొంగా పోలీస్ ఆటాడేస్తారు.. సమన్వయంతో పనిచేస్తే గోదాట్లో ఇసుకను ఆపలేరా..? కానీ అలా చేయడంలేదు.. మామూళ్ల మత్తులో మునిగి




# ఇంజనీరింగ్ విద్యార్థుల ఇక్కట్లు

- కాలేజీ యాజమాన్యాల పట్టు
- రూ.1140 కోట్ల ఫీజు బాకీలు
- ఉద్యోగాలకు ప్రయత్నాలు
- సర్టిఫికెట్లు ఇవ్వడానికి ససేమిరా
- బాకీలు చెల్లించాలని డిమాండ్
- జమకాని ఫీజు రీయింబర్స్‌మెంట్

గత వైసీపీ ప్రభుత్వం విద్యార్థులను నిండా ముంచేసింది. నాడు ఫీజులు చెల్లించకుండా ముప్పుతిప్పలు పెట్టింది. ఆ పాపం ప్రస్తుత ప్ర భుత్వానికి చుట్టుకుంది. దీంతో సుమారు ఒక్క ఇంజనీరింగ్ కాలేజీలకే సుమారు వెయ్యి కోట్ల వరకూ ఫీజు బకాయిలు ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో వేలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు కాలేజీలు చుక్కలు చూపిస్తున్నాయు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వ కుండా ఇబ్బంది పెడుతున్నాయి. ఫీజు బకాయి చెల్లించేవరకు వాటిని ఇవ్వబోమంటూ సతా యిస్తున్నాయి. సకాలంలో తమ సర్టిఫికెట్లను కంపెనీలు, ఇతర విద్యాసంస్థలకు ఇవ్వకపోతే అవకాశాలు పోతాయని మొత్తుకుంటున్నారు. అటు కాలేజీ యాజమాన్యాలేమో తమకు ప్రభు త్వం నుంచి ఫీజు బకాయిలు రాకపోవడంతో విద్యార్థులే చెల్లించాలని తెగేసి చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.540 కోట్ల వరకు ఉన్నాయి. ఇది కాకుండా గత వైసీపీ హయాంలో 600 కోట్లు వరకూ బాకీలు ఉండడం గమనార్హం.

**బకాయిలు..ముప్పుతిప్పలు**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ జేఎన్టీయూ పరిధిలో మొత్తం 28 వరకు ఇంజ నీరింగ్ కాలేజీలున్నాయి. ఇందులో పది కాలే జీలు ఒక్క కాకినాడ జిల్లాలోనే ఉన్నాయి. మిగి లిన 18 కాలేజీలు కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో ఉన్నాయి. మొత్తం 28 కాలేజీల్లో ఇంజ నీరింగ్ పూర్తిచేసుకున్న విద్యార్థులు 12 వేల మంది ఉన్నారు.

## రూ. లక్ష కోట్ల పెట్టుబడులకు 95 సంస్థలు ముందుకువచ్చాయి: మంత్రి నారా లోకేశ్



- ఏపీలో రాబోయే నాలుగేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు
- అధికారులకు మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం
- సంస్థలు త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచన

ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ద్వారా 10 లక్షల ఉద్యోగాలను స ృష్టించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ లక్ష్యాన్ని ప్రకటించారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, జీసీసీలు, డేటా సెంటర్ల స్థాపనకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు రూ. లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలను కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించగా, ఈ సంస్థలు త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని లోకేశ్ సూచించారు.

## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్



- ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్
- రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

## రేణుకా చౌదరికి ఖమ్మం కోర్టులో ఊరట



ఖమ్మం జిల్లా: మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి ఊరట లభించింది. రేణుకా చౌదరిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుని న్యాయస్థానం కొట్టివేసింది. 2014 సంవత్సరంలో వైరా ఎమ్మెల్యే టికెట్ తమకు (భూక్య రాంజీ సతీమణి కళావతికి లేదా ఆమె భర్తకు) ఇప్పిస్తానని రేణుకా చౌదరి మోసం చేశారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు న్యాయస్థానాన్ని కళావతి ఆశ్రయించారు. ఈ కేసుపై ఖమ్మం జిల్లా కోర్టులోని ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానంలో విచారణ కొనసాగింది.

## మిథున్ రెడ్డికి హైకోర్టులో షాక్



- ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డికి ఎదురుదెబ్బ
- ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు
- సిట్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా

## బీసీ రిజర్వేషన్ల అంశంపై స్పందించిన తలసాని శ్రీనివాస్



- రాష్ట్రంలో బీసీలను విడదీసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని మండిపాటు
- బీసీలు ఏకతాటి పైకి రావాలని పిలుపు

## రేపు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం..



- బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం
- పెండింగ్ ప్రాజెక్టులు సహా వివిధ అంశాలను అజెండాగా పంపిన తెలంగాణ

# ఇంజనీరింగ్ విద్యార్థుల ఇక్కట్లు

విద్యార్థుల్లో అనేక మందికి క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, ఆన్‌లైన్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు లభించాయి. కొందరేమో ఉన్నత చదువులకు వెళుతున్నారు. ఈ నేపథ్యం లో సర్టిఫికెట్లు ఉండాలి. తీరా ఇప్పుడు ఇంజనీ రింగ్ చదివిన కాలేజీలు వీటిని ఇవ్వ కుండా ఇబ్బంది పెడుతుండడంతో లబోదిబో మంటు న్నారు. కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వొద్దని తెగేసి చెప్పేయడంతో ఎంత బతిమా లినా సిబ్బంది వీటిని ఇవ్వడం లేదు. దీంతో కొం దరు అత్యవసరం అనుకున్న విద్యార్థులు అప్పు లుచేసి ఫీజులు కడుతున్నారు. లేదంటే ఉద్యోగం పోతుందనే భయంతో బాకీలు చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

**విద్యార్థుల జీవితాలతో ఆటలు** విద్యార్థుల ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకుని కొన్ని కాలేజీలు తమ బకాయిలకు రాజధానిలో ఉన్న తాధికారులతో మాట్లాడుతున్నా స్పందన ఉండడం లేదు. పోనీ బాకీలు వేగంగా వస్తే సర్టిఫికెట్లు ఇవ్వాలని భావిస్తున్నా అది జరగడం లేదు. మరోపక్క బాకీలు రాకుండా సర్టిఫికెట్లు ఇచ్చేస్తే నష్టపోతామని భావిస్తున్నాయి. ప్రభు త్వం మారాక ఒక వాయిదా బాకీలు కాలేజీలకు అందాయి. ఇంకా మిగిలినవి రావాల్సి ఉందని చెబుతున్నాయి.అయితే ఫైనలియర్ విద్యార్థులు నాలుగు నుంచి ఐదు వాయిదాల వరకు బా కీలు చెల్లించాల్సి ఉందని చెబుతున్నాయి. దీం తో ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంజ నీరింగ్ పూర్తిచేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం నానాపాట్లు పడుతున్నారు. కొందరైతే ప్రభుత్వం నుంచి రావాల్సిన రీయంబర్స్‌మెంట్ డబ్బులు మినహా మిగిలినవన్నీ చెల్లిస్తామని కాలేజీలను ప్రాథేయపడుతున్నాయి. కానీ యా జమాన్యాలు మాత్రం ససేమిరా అంటున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియక విద్యార్థులు తల లు పట్టుకున్నారు. ఇంతకాలం ఎంతో కష్టపడి చదివి చివరిలో ఇదేంటిరా అంటూ తలలు బా దుకుంటున్నారు. కొన్ని కాలేజీలైతే మరీ దారు ణంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు ఎంపికైన విద్యా ర్థులను సైతం బకాయిల పేరుతో వేధి స్తుండడంతో వారంతా కన్నీటి పర్యంతమవుతు న్నారు. వాస్తవానికి గత వైసీపీ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను తల్లుల ఖా తాల్లో జమ చేసేవారు. ప్రభుత్వం మారాక నేరు గా కాలేజీల ఖాతాల్లోనే జమవుతున్నాయి.

**రూ.1140 కోట్లుపైనే..** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్ మెంట్ బాకీలు రూ.వెయ్యి కోట్ల వరకు పేరుకుపోయాయి.గత వైసీపీ హయాంలో రూ.600 కోట్ల వరకూ ఉన్నాయి.. ప్రస్తుత ప్రభుత్వంలో రూ.540 కోట్లు బకాయి ఉంది. దీంతో సర్టిఫికెట్లు ఆపి విద్యార్థుల నుంచి బాకీలు కట్టించుకోవాల్సి వస్తుందని యాజమాన్యాలు అధికా రులకు సంజాయిషీ ఇస్తున్నాయి.ప్రధానంగా కాకినాడ జిల్లా మెట్టప్రాం తంలో ఉన్న ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీకి ఫీజు రీయిం బర్స్ మెంట్ బాకీలు సెకండ్ ఇయర్ నుంచి ఫైనలియర్ విద్యార్థులవి కలిపి రూ.90 కోట్ల వరకు వసూలు కావాల్సి ఉంది. దానికి సమీపంలో ఉన్న మరో కాలేజీకి రూ.15కోట్ల వరకు పేరుకుపోయాయి.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు భారీ ఇంజనీరింగ్ కాలేజీల బకాయిలే రూ.240 కోట్ల వరకు ఉన్నాయి. ఇవికాక మధ్యస్తంలో ఉండే పది కాలేజీల బకాయిలు రూ.150 కోట్లు, మిగిలిన మరో పది కాలేజీల బకాయిలు రూ.60 కోట్ల వరకు ఉన్నాయని ఆయా యాజమాన్యాలు వివరిస్తున్నాయి.

# ఇష్టానుసారం ఇసుక డ్రెడ్జింగ్

తేలుతూ ఇష్టానుసారం అక్రమార్కులకు అండగా నిలబడుతున్నారు.. అధికార పక్షం నాయకులు వంతపాడుతున్నారు.. వైసీపీ నాయకులతో కుమ్మక్కవుతు న్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. అయినా పట్టుకునేవారెవరు!తెలుగుదేశం ఆధ్వర్యంలో కూటమి ప్రభు త్వం ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని ఓ చారిత్రక నిర?యం తీసుకుంటే.. సొంత పార్టీ నేతలు,అధికారులే దానికి తూట్లు పొడుస్తు న్నారు.వైసీపీ హయాంలో ఇసుకను అక్రమంగా దోచేసిన దొంగలతో కుమ్మక్కవడం మరో ఘో రం. అనధికారికంగా డ్రెడ్జింగ్ బోట్లతో ఇసుక తోడేసి దోపిడీ కొనసాగిస్తున్నారు. ఉద్యోగాల భద్రత గుర్తొచ్చి అప్పుడప్పుడు టాస్క్‌ఫోర్స్ కొన్ని డ్రెడ్జింగ్ పడవలను పట్టుకుంటే.. వాటిని స్వా ధీనం చేసుకోవడానికి ఇరిగేషన్ అధికారులు, కేసులు నమోదు చేయడానికి పోలీసులు వితం డవాదన చేయడం గమనార్హం.ఈ నెల 8వ తేదీ న 5 డ్రెడ్జింగ్ బోట్లను పట్టుకుంటే సోమ వారం కేసు నమోదు చేయడం గమనార్హం.

**గోదారిలో బోట్లు ఎన్ని?** గోదావరిలో బోటు దిగాలంటే గతంలో ఇరిగేషన్ అ?ధికారులు లైసెన్స్ ఇచ్చేవారు. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో పోర్టు అధికారుల అనుమతి తీసుకోవాలనే నిబంధన పెట్టింది. తనిఖీలు, లైసెన్స్‌ల అధికారం పోర్టుకే ఇచ్చింది. కానీ వాళ్లెవరూ కనీసం తనిఖీలకు రారు. ఎన్ని పడవలకు అనుమతిచ్చారో చెప్పరు. అనధికారి కంగా డ్రెడ్జింగ్ బోట్లు తిరిగేస్తుంటే పట్టించు కోరు. దీంతో గోదావరిలో ఎన్నిబోట్లు ఇసుక తీస్తున్నాయో..అవి ఎవరివో కూడా లెక్కాపత్రం లేదు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న బోట్లు ఇరి గేషన్ ఏఈ కస్టడిలో ఉన్న సంగతి తెలిసిందే.

**ఎట్టకేలకు కేసులు నమోదు** ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు టూటౌన్ పోలీసులకు అక్రమ డ్రెడ్జింగ్ బోట్ల గురించి ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ ఏఈ శివ ప్రసాద్ సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు సీఐ శివగణేష్ తెలిపారు. గాయత్రి ర్యాంపుల్లో దొరికిన ఐదు డ్రెడ్జింగ్ బోట్లపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. లలితాదేవి బోటులో ఆపరేటర్ ఘంటసాల ఏసు, బాలే రామ్మూర్తిపై కేసు నమోదైంది. శ్రీలక్ష్మీగణపతి వీరచంద్రయ్య డ్రెడ్జింగ్ బోటు యజమానిగా గుంటూరు జిల్లా ధరణికోటకు చెందిన యల్ల మూడి వెంకటరావు, శ్రీ లక్ష్మీ గణపతి డ్రెడ్జింగ్ బోటు యజమానిగా సీతంపేటకు చెందిన సం గీత వెంకటావు, సద్గురు సాయినాథ్ బోట్ యజమానిగా కొవ్వూరుకు చెందిన కొత్తపల్లి బాలాజీ, శ్రీలక్ష్మీ డ్రెడ్జింగ్ బోటు యజమానిగా యాళ్లమూడి వెంకటేశ్వరరావుపై కేసు నమోదు అయింది. కోటిలింగాల, కాతేరులో దొరికిన డ్రెడ్జింగ్ బోట్లపై ఇంకా కేసు నమోదు కాలేదు. త్రీటౌన్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఒకట్రెండు రోజుల్లో ఇక్కడ కూడా కేసు నమోదయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కొందరు యజమానులు ముందుకొస్తున్నట్టు సమాచారం.

**టన్నుల కొద్దీ అవినీతి**

ఈ ఇసుక వ్యవహారం అంతా ఆర్కే అనే వ్యక్తి చేతుల మీదుగా జరుగుతుంటుంది. అతని నుంచి ఎవరి వాటా వారికి వెళ్లిపోతుంది. కొం దరు ప్రజాప్రతి నిధులకు 20 టన్నుల లారీకి రూ.3800 వందలు అందుతున్నట్టు ప్రచారం. ఇలా రోజుకు సుమారు 5 లక్షల వరకూ కొం దరికి అందే అవకాశాన్ని సదరు ఆర్కే కల్పిం చినట్టు ప్రచారం ఉంది. 20 టన్నుల లారీకి సుమారు 25 నుంచి 35 టన్నుల వరకూ ఇసుక అదనంగా వేస్తున్నారు. 20 టన్నుల లారీ అంటే 20 టన్నుల ఇసుకకే బిల్లు ఉంటుంది.మిగిలి నది ఎవరికి వారు దండుకుంటున్నారు. అధికలోడు వల్ల రోడ్ల మీద ఇసుక పడిపోవడం, దుమ్ము రేగడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

**సొసైటీల ముసుగులో డ్రెడ్జింగ్** అఖండ గోదావరిలో డీసిల్టేషన్‌కు ప్రభుత్వ అనుమతి ఉంది. బోట్స్‌మన్ సొసైటీల ద్వారా మాన్యువల్‌గా గోదావరి నుంచి ఇసుక తీయా లి.అందుకు బోట్స్‌మన్ సొసైటీకి టన్నుకు రూ.219 ఇస్తారు.కానీ కొందరు ఇసుక వ్యాపా రులు,ప్రజా ప్రతినిధులు కుమ్మక్కయి,కొందరు అధికారులను గుప్పిట్లో పెట్టుకుని గత వైసీపీ లో ఇసుక అక్రమాలు చేసి రూ.కోట్లు గడిం చిన ఆర్కే అనే వ్యక్తికి మళ్లీ ఇక్కడ పెత్తనం అప్పగించారు. దీంతో బోట్స్‌మన్ సొసైటీల పేరుతో డ్రెడ్జింగ్ మొదలైంది. గుంటూరు, విజ యవాడ, భీమడోలు, విజ్జేశ్వరం ప్రాంతాలకు చెందిన సుమారు 70 డ్రెడ్జింగ్ బోట్లు గోదా వరిలో అక్రమ డ్రెడ్జిం గ్‌కు పాల్పడుతున్నాయి. సుమారు 3 నెలల నుంచి డ్రెడ్జింగ్ చేస్తు న్నారు. సాధారణ బోట్లలో పది యూనిట్ల వరకూ ఇసుక వస్తుంది. ఒక రాత్రి డ్రెడ్జింగ్ చేస్తే వందల టన్నుల ఇసుక వచ్చేస్తుంది. దీనిని తెచ్చి బోట్స్‌మన్ సొసైటీల్లోనే అన్‌లోడ్ చేస్తున్నారు..వారికివ్వాల్సింది వారికిచ్చే స్తున్నా రు.పగటి పూట లంకల్లో లేదా, కొవ్వూరు, గాయత్రి, కోటిలింగాల, కాతేరు ప్రాంతాల్లో డొం కల్లో డ్రెడ్జింగ్ పడవలను తాళ్ల తో కట్టేసి రాత్రికి మళ్లీ డ్రెడ్జింగ్‌కు పాల్పడుతున్నారు.

## రూ. లక్ష కోట్ల పెట్టుబడులకు 95 సంస్థలు ముందుకువచ్చాయి: మంత్రి నారా లోకేశ్

ఇటీవలి బెంగళూరు పర్యటనలో ఏఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు ఎంఓయూలు కుదుర్చుకున్నాయని, వీటి ద్వారానే యువతకు 35,000 ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎంఓయూలు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.

**త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం** రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. దీంతో పాటు విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐబీఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించదలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్‌ల సేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్‌ల వినియోగంపై నెలకు ఒక జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.

**మనమిత్ర సేవలు మరింత సులభతరం** పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృతపరచాలని మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మొత్తం 702 సేవలలో 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కుల ధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్ని రకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్‌తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని 45,000



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి స్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్‌పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటీ అండ్ సీ స్పెషల్ సెక్రటరీ సుందర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజీఎస్ సీఓ ప్రకార్ జైన్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం..

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ అంశంపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుండి రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే రేపటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం ఆ లేఖలో స్పష్టం చేసింది. కృషా? నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయ హోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం తెలిపింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని ఆ లేఖలో ప్రస్తావించింది. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని పేర్కొంది. కాగా, గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డిలతో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ రేపు సమావేశం కానున్నారు. ఈ మేరకు జలశక్తి శాఖ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కార్యాలయాలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తి ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఈ సమావేశం జరగనుంది. ఈ అంశంతో పాటు ఏమైనా అజెండా అంశాలు ఉంటే పంపించాలని జలశక్తి శాఖ కోరింది.

## రేణుకా చౌదరికి ఖమ్మం కోర్టులో ఊరట

జిల్లా కోర్టు వద్ద నుంచి భారీ ర్యాలీతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి రేణుకా చౌదరి చేరుకున్నారు. ఆమెకి అనుచరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేణుకా చౌదరి మాట్లాడారు. తన 62సంవత్సరాల రాజకీయ జీవితంలో ఈ కోర్టు కేసు మొదటిదని చెప్పుకొచ్చారు. నిజం అనేది ఎప్పటికైనా నిరూపితం అవుతుందని అన్నారు. నాలుగు రోజుల్లో తన గేమ్ స్టార్ట్ చేస్తానని.. ఒక్కొక్కరిని అటాడిస్తానని హెచ్చరించారు. అసలు తనపై ఈ కేసు వేయించిన వారు ఎవరో.. వారి సంగతి చెబుతానని వార్నింగ్ ఇచ్చారు రేణుకా చౌదరి.

**కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి..** మాజీ సీఎం కేసీఆర్ ఆస్పత్రిలో ఉన్నారని.. ఆయన ఆరోగ్యం బాగుండాలని రేణుకా చౌదరి కోరుకున్నారు. కేసీఆర్ అబ్బాయి, అమ్మాయి, అల్లుడుగార్లు ఏం చేస్తున్నారో ఎలా ఉన్నారోనని పరోక్షంగా కేటీఆర్, కవిత, హరీష్‌రావులని విమర్శించారు. తెలంగాణ యువ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని ఉదౌటించారు. ఎమ్మెల్సీ కవిత మీ నాయన దగ్గర ఏం మాట్లాడావని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని.. తనకు చాలా గర్వంగా ఉందని కొనియాడారు రేణుకా చౌదరి. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రేణుకా చౌదరి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే, స్థానిక సంస్థల ఎన్నికలు, ఉద్యోగాల్లో బీసీలకు అవకాశాలు పెరుగుతాయని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఉదౌటించారు. అందరికీ సమాన న్యాయం, సమాన అవకాశాలు కాంగ్రెస్ నినాదమని అభివరి?ంచారు. కాంగ్రెస్ విధానాలపై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందని వెల్లడించారు.

# అమిత్ షాను కలిసినీ సీఎం

గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.

# సీమకు జలసిరులు...

**పరుగులు తీసిన ప్రాజెక్టు పనులు** రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు తాగు, సాగునీరు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్-1, ఫేజ్-2 కాలువ పనులను పరుగులు పెట్టించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి పనులను వేగవంతం చేశారు. ప్రస్తుతం ఫేజ్-1 కాలువ విస్తరణతో అదనంగా 1,600 క్యూసెక్కుల నీటిని తరలించే అవకాశం ఏర్పడింది. దీనితో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లోని ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందనుంది.

**12 ఏళ్ల తర్వాత 40 టీఎంసీల వినియోగం** మల్యాల నుంచి జీడిపల్లి వరకు 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావడంతో జీడిపల్లి, కృష?గిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా రాయలసీమ జిల్లాల్లోని స్థానిక చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. గతంలో హంద్రీనీవా ఫేజ్-1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో కేవలం 1-2 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారు. ఇప్పుడు కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరగడంతో, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40 టీఎంసీల వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలిగింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునే అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా ఏర్పడింది. హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాలను తీర్చనుంది. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-1 ద్వారా నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఫేజ్-2 ప్రాజెక్టులో భాగంగా అనంతపురం జిల్లాలో మరో 2.27 లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల మేర ఆయకట్టుకు నీరు అందనుంది. మొత్తంగా ఫేజ్-1, ఫేజ్-2 ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందనుంది.

**కూటమి ప్రభుత్వంతోనే మళ్లీ పనులు** 2014-19 మధ్య రూ.4,317 కోట్లతో పాలనానుమతులు ఇచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువల విస్తరణ పనులను 47 శాతం మేర పూర్తి చేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మొదలైన విస్తరణ పనులు కేవలం వంద రోజుల్లో పూర్తయ్యాయి. తదుపరి ఫేజ్-2 పనులను కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయకట్టుకు కూడా నీరు అందించేందుకు ప్రభుత్వం నిర?యించింది. ఈ మొత్తం ప్రాజెక్టు కోసం రూ.3,890 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి కావడంతో రాయలసీమలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కారమై, ప్రాంతం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఇది ఒక ముందడుగు అని చెప్పవచ్చు.

## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

# మిథున్ రెడ్డికి హైకోర్టులో షాక్

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. మద్యం అమ్మకాల్లో పారదర్శకతను తగ్గించేందుకు ఆన్ లైన్ పేమెంట్ విధానాన్ని మాన్యువల్ మోడల్ గా మార్చడంలో మిథున్ రెడ్డిది కీలక పాత్ర అని సిట్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ముడుపులు ఇచ్చిన కంపెనీలకే మద్యం సరఫరా అనుమతులు ఇచ్చారని, దీని కారణంగా ప్రభుత్వ ఖజానాకు రూ. 3,500 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ స్కామ్ లో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అని లూథ్రా కోర్టుకు తెలిపారు. ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని చెప్పారు. మిథున్ రెడ్డికి నేర చరిత్ర ఉందని... ఆయనపై ఇప్పటికే 8 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను కొట్టివేయాలని కోరారు. మిథున్ రెడ్డి తరపున టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంతో మిథున్ రెడ్డికి సంబంధం లేదని ఆయన కోర్టుకు తెలిపారు. షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇటీవలే ఈ వాదనలను విన్న హైకోర్టు ఈరోజుకు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా మిథున్ రెడ్డి ముందుస్తు బెయిల్ ను కొట్టివేస్తూ ఈరోజు తీర్పును వెలువరించింది.

## బీసీ రిజర్వేషన్ల అంశంపై స్పందించిన తలసాని శ్రీనివాస్ యాదవ్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీసీ రిజర్వేషన్ అంశంపై తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద బీఆర్ఎస్ చేపట్టిన బీసీ ధర్నాకు హాజరైన తలసాని మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలను విడదీసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. సాధ్యం కాని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం విడ్డూరమని అన్నారు.బీసీలు తలుచుకుంటే రాజకీయ భూకంపం వస్తుందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బీసీలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై గతంలో పలువురు ముఖ్యమంత్రులు తీర్మానాలు చేశారని గుర్తు చేశారు. కానీ రిజర్వేషన్ల అంశం రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో పెడితే తప్ప అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై అప్పుడే అంతా అయిపోయినట్లుగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి సన్మానం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.



# ప్రైవేట్ పాఠశాలలో జరిగిన పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

## తండ్రి స్థానంలో కుమార్తెను సన్మానించిన ఎంపీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలులో అరుదైన సంఘటన చోటు చేసుకుంది.. నగరంలోని ఓ (బాష్యం) ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు తండ్రి స్థానంలో కుమార్తెను సన్మానించారు... విద్యార్థులకు ఎన్నికల పై అవగాహన కలిపించేందుకు పాఠశాలలోని అన్ని తరగతులకు ఎస్.పీ.ఎల్ , ఏ.ఎస్.పి.ఎల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు.. ఈ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు తల్లితండ్రుల సమక్షంలో పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు.. 9వ తరగతి చదువుతున్న ఎంపీ నాగరాజు కుమార్తె రిషిత ఎస్.పి.ఎల్ ఎన్నికలో విజయం సాధించడంతో తండి స్థానంలో కార్యక్రమానికి హాజరైన ఆయన కుమార్తెను సన్మానించారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు.. విద్యార్థులు తమ పాఠశాల మరియు సమాజంలో నాయకులుగా ఎదగడానికి ఈ లక్షణాలు ఎంతో అవసరపడతాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రావణ్, ప్రైమరి ప్రిన్సిపల్ మాధవి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు..



# నంద్యాల కాంతి నగర్ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు అసహనం వ్యక్తం..



**నంద్యాల ప్రతినిధి:: జులై 15 (పల్లె వెలుగు)** నంద్యాల క్రాంతి నగర్ లో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందరరేగా ఏపీ మోడల్ స్కూల్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఉన్నట్టుండి తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరించకుండా నంద్యాల మండలం నుంచి బండి ఆత్మకూరు మండలం కు స్కూల్ మార్పుపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.భవనం సరిగ్గా లేదని వేరే చోటికి మార్చడానికి మేము అంగీకరిస్తాం కాకపోతే ఒక మండలం నుంచి మరో మండలానికి మార్చడం ఏమిటి ఈ స్కూల్లో 490 మంది విద్యార్థులు ఉండగా వారికి మూడు బస్సులు మాత్రం కేటాయించడం ఏమిటి తల్లిదండ్రులు ప్రశ్నకి అధికారుల దగ్గర సమాధానం లేదు కనీసం ఏడు బస్సులు పెడితే గాని విద్యార్థులు వెళ్లడానికి అనుకూలంగా ఉంటుంది మూడు బస్సులు కేటాయించి వెళ్ళమంటే ఎలా సరిపోతారు బస్సులలో అంటూ ప్రశ్నిస్తున్నారు ఇస్తున్నారు..కనీసం భవన పరిస్థితి బాగా లేనప్పుడు సెలవు దినాల్లో దానిని మరమత్తులు చేయించాలి కదా అంటూ అధికారుల తీరును ప్రశ్నించారు ఇప్పుడు మా పిల్లలు భవిష్యత్తు ఏమిటి అంటూ వారి ఆవేదనను వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నంద్యాల మండలంలోనే పిల్లల చదువుకు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరారు..

# ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు

# బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ధర్నా



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఏపీ అన్ని జిల్లాల బాధ్యులు సభ్యులు అందరు నంద్యాల తాసిల్దార్ కార్యాలయం పక్కన బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా మంగళవారం 15 వ తేది న ధర్నా కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు. పుల్లారెడ్డి, ప్రసాద్ రెడ్డి, బాలనాగిరెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, జయప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, లక్ష్మీనారాయణ లతో పాటు వందలాదిమంది పెన్షనర్లు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ధర్నా నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. శాంతియుత ధర్నాలో మన అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు విజయవంతం కావటం విశేషం.

**పెన్షనర్ల డిమాండ్లు:** 1.కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో బాటు ప్రవేశపెట్టిన వేలిడేషన్ అమెండ్మెంట్ ను రద్దు చేయాలి, ఈ సవరణ అమలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు పెన్షనర్లు మాత్రమే కాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కూడా నష్టపోయే అవకాశం ఉంది కావున మన ఈ ఫైనాన్స్ బిల్లును అమలు కాకుండా నిలువరించవలసిన అవసరం ఉందని అన్నారు. 2.కేంద్రంలో 8వ పే కమిషన్ వెంటనే నియమించాలని మన రాష్ట్రంలో 12వ పే కమిషన్ కూడా వెంటనే నియమించారు. తక్షణం ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 3 పెండింగ్లో ఉన్న అన్ని బకాయిలు ,డిఆర్ బకాయిలు చెల్లించాలని తెలిపారు. 4.ఉద్యోగ పెన్షనర్లకు కాంప్రహెన్సివ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీము ను అమలు చేయాలని కోరారు. 5. రైల్వే మరియు విమాన టికెట్లలో సీనియర్ సిటిజన్ రాయితీలను తిరిగి అమలు చేయాలని కోరారు. 6.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15 సంవత్సరాల కాలం నుండి తగ్గించి 11 సంవత్సరాలు కు తగ్గించాలని అన్నారు. పై డిమాండ్స్ దేశ వ్యాప్త అమలు చేయాలని ఈ ధర్నా నిర్వహించారు. రెండవ దశలో 17-9- 25 న 11 గంటల నుండి ఒంటిగంట వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టబడుతుందన్నారు.

# శ్రీశైలం జలాశయానికి వరద తగ్గుముఖం

## జలాశయ క్రస్ట్ గేట్లు మూసిన అధికారులు



**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్టు....** ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు రావడంతో గత ఈనెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాలుగు గేట్లను ఎత్తి దిగునకు నీటిని విడుదల చేశారు. అప్పటినుంచి ప్రమేనా వరద నీరు దగ్గ ముఖం పట్టడంతో మూడు గేట్లను మూసివేసి ఒక గేటు ద్వారా మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారు అయితే ఈరోజు మరింతగా వరద నీరు తక్కువ ముఖం పట్టడంతో డ్యామ్ గేట్లను పూర్తిగా అధికారులు మూసివేశారు. ఎగువన ఉన్న జూరాల జలాశయం నుండి 34,057 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 31,928 క్యూసెక్కులు మొత్తం కలిపి ఇన్ ఫ్లో : 65,985 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది. అయితే వచ్చిన నీటిని జలాశయం వద్ద ఉన్న కుడి , ఎడమ గట్టు జలవిద్యుత్తు కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ముమ్మరంగా ఉత్పత్తి చేసి దిగొనకు ఔట్ ఫ్లో గా 95,175 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.50 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 201.5820 టీఎంసీలు సామర్థ్యం కలిగి ఉంది.

# విద్యార్థులు సానుకూల ద్ృక్పథాన్ని కలిగివుండాలి





## - డా!! కె.వేణుగోపాల్ సీఈఓ సెట్కూరు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** క్రిష్ణగిరి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల యందు వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ కౌన్సిలింగ్ అంశాల తో పాటు కుటుంబంలోని విషయాలను పాఠశాలలోని సంఘటనలపట్ల పాజిటివ్ థింకింగ్ తో నడుచుకోవడం అనే అంశాల పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలంటే సానుకూల ద ృక్పథం, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల కలిగి ఉండాలని తెలిపారు.సుధా చంద్రన్, స్టీఫెన్ హాకింగ్ , హెలెన్ కెల్లర్ లాంటి వారు విజయం సాధించడానికి ఈ లక్షణాలే ముఖ్య కారణం అని, కావున మన ద ృఢమైన సానుకూల ద ృక్పథం, మన వైఖరి మనం అనుకున్న లక్ష్యాన్నిచేరుకోవడానికి తోడ్పడతాయని తెలిపారు. అలాగే విద్యార్థులు చదివినది గుర్తుకు రావటం లేదని, మంచి మార్కులు రాలేదని, పరీక్షలను తలచుకొని, ఫైయిల్ అయితే తల్లిదండ్రులు ఏమంటారో ని మానసికంగా ఆందోళన చెంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. కావున విద్యార్థులు ఎప్పుడు అధైర్య పడకూడదని, మానసికంగా ఆందోళన చెందినపుడు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లు కిరణ్ 1800 599 0019, ఆసరా 09820466726, వన్ లైఫ్ ఫౌండేషన్ 07893078930 మదలగు వాటిని సంప్రదిస్తే తక్షణ సహాయం అందిస్తారని, ఈ నంబర్ల ద్వారా దాదాపు 1300 మంది సైక్రియాటిస్టులు, సైకాలిజిస్టులు, వ ృత్తి నిపుణులు తమ సందేహాలను తీర్చి మానసిక ఆందోళనను తగ్గిచేందుకు తోడ్పడతారని తెలిపారు. చైల్డ్ సైకాలజిస్ట్ మరియు వ్యక్తిత్వ వికాస నిపుణులు జ్యోతిర్మయి మాట్లాడుతూ మానసిక వికాసం తో పటు మనోధైర్యం ను ఎలా పెంపొందించుకోవాలి, తెలుపుతూ ముఖ్యంగా రోజువారీ జీవన విధానంలో %ణూజు% అనే హార్మోనులు పెంచుకోవాలని అంటే, డాపమిన్ తమను తాము ఉత్సాహపరుచుకోవడం, ఆక్సిటోసిన్ ప్రతివారి పట్ల స్నేహభావం సెరోటోనిన్ ప్రతిఫలాపేక్ష లేని సేవ ఎండారొన్స్ శారీరక శ్రమ అనే ఈ నాలుగు హ్యాపీ హార్మోన్లు వారికి అందే విధంగా చేసుకోవాలి. ముఖ్యంగా హాస్టల్ లో ఉండి, ఇంటికి దూరంగా ఉండటం వలన,కౌమార దశలో జరిగే హార్మోనులు విడుదల వల్ల కొందరిలో ప్రవర్తన లోపాలు ఉంటాయి, ఉపాధ్యాయులు వాటిని గమనించి తల్లిదండ్రుల ప్రేమను అందిచంగలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివ ృద్ధి అధికారి మోహన్ కుమార్,మండల విద్యాశాఖాధికారి మైఖేల్ , ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా దస్తగిరి స్వామి,మౌలాలి స్వామి జాతరలు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక నందమూరి నగర్ లో వెలిసిన మౌలాలి స్వామి జాతర్లలో భాగంగా ఘనంగా దస్తగిరి స్వామిని కాలనీవాసులు ఊరేగించారు. గోపవరం సాయినాథ్ రెడ్డి, సునీల్ రెడ్డి బ్రదర్స్ సహకారంతో పీర్ల చావిడి ముత్తవలి రఫీ సమక్షంలో మద్దిలేటి , కరీముల్లా,సలాం, ఖాదర్ బాషా, జమాల్ వలి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా వైసీపీ ముస్లిం, మైనారిటీ టౌన్ సెక్రటరీ జమాల్ వలి మాట్లాడుతూ గత 36 సంవత్సరాల నుంచి సాయినాథ్ రెడ్డి, సునీల్ రెడ్డి,జయ ప్రకాష్ రెడ్డి సహకారంతో మౌలాలి స్వామి జాతరలు ఘనంగా జరుపుకుంటున్నామని, భక్తి, శ్రద్దలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగిస్తామని అన్నారు. ఈ జాతరలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాదాపు 2000 మంది ప్రజలు హాజరవుతారని తెలిపారు. జాతరలు ఘనంగా జరుపుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం



## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, బిర్లా కాంపౌండ్, సి.క్యాంపు ప్రాంతాల్లో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. అలాగే పాతనగరం చిదంబరావు వీధిలో శిథిలావస్థకు చేరిన అమీర్మియ్య భవనాన్ని పరిశీలించారు. అంతకుముందు శ్రీరామ్ నగర్, దేవనగర్, గాయత్రీ ఎస్టేట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా రహదారులపై ట్రాఫిక్ ఏర్పడకుండా, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని చెప్పారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, బిల్డింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారుడు అనిల్ కుమార్, పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అన్నదానం





**నంద్యాల ప్రతినిధి. పల్లె వెలుగు. జులై 15.** నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం రోగులు,రోగుల సహాయకులకు లెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వాహకులు పెసల శ్రీకాంత్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. మంగళవారం ముక్కామల గొల్ల శంకరయ్య, లక్ష్మీదేవి జ్ఞాపకార్థం కుమారులు మహేష్ యాదవ్ శేఖర్ యాదవ్ ల ఆర్థిక సహాయంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు.

# సుపరిపాలన లో తొలిఅడుగు 14 వ రోజు.





## యువతకు ఉపాధి ఉద్యోగావకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక 39 వ వార్డు నందు 39 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం 14 వ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం సాధించి ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకనే బాబు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చారని, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అనేక పరిశ్రమలు కంపెనీ లను రాష్ట్రానికి తీసుకు వచేందుకు కూటమి ప్రభుత్వంక ృషి చేస్తుందన్నారు. అనంతరం 39 వ వార్డు పర్యటించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించి వారికి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోవడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు. అలాగే సచివాలయ సిబ్బందికి సమస్యలను తెలియజేసి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గోవింద నాయుడు, కామిని మల్లికార్జున , ఉప్పరి సురేష్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్ , నూరుల్లా, అప్సర్, షబ్బీర్, అల్లా మాలిక్ జాకీర్ , ఆదినారాయణ, అనీఫ్, జంబులయ్య, సాహెబ్ , ఇలియానా , అబ్దుల్లా, కాజా మొహిద్దిన్ , జైలాన్ , మహిళా నాయకురాలు పద్మ , బూత్ ఇంచార్జి లు, వార్డులోని పలువురు నాయకులు , సచివాలయ సిబ్బంది , ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


# రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ ఆకస్మిక బృందం తనిఖీలు

### 72 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మకాలు నిలుపుదల



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై :** వ్యవసాయ శాఖ కమిషనర్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి తనిఖీ బ ృందం బండి ఆత్మకూరులో మంగళవారం ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేశారు. కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహా రెడ్డి, అనంతపురం విజిలెన్స్ ఎస్ఐ గోపాలుడు, మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ తో కలిసి ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో గో డౌన్ లలో తనిఖీ చేశారు. ఎరువుల నిలువలను స్టాక్ రిజిస్టర్ ను వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలో భాగంగా బండి ఆత్మకూరులోని ఓంకారేశ్వర ఫర్టిలైజర్స్ నందు 12 లక్షల రూపాయల విలువైన ఎరువులను, దుర్గ భవాని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ లో 70 వేల రూపాయల విలువ చేసే ఎరువులను సరైన ధ ృవపత్రాలు చూపించినందున తాత్కాలికంగా అమ్మకాలు నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా తనిఖీ అధికారులు మాట్లాడుతూ 1985 చట్టం ప్రకారం వ్యాపారాలు నిర్వహించుకోవాలని దుకాణాలలో గోడౌన్లలో స్టాకు నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్లు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని అన్నారు. నంద్యాల జిల్లాకు కేటాయించిన ఎరువులను నంద్యాల జిల్లాలోని విక్రయించాలని హెచ్చరించారు. స్టాకు రిజిస్టర్ బిల్లు పుస్తకాలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

# దేశంలో కల్తీ విత్తనాలు ఎక్కడ దొరికినా మూలాలు నంద్యాలలో దొరుకుతున్నాయి.







## ..నాణ్యమైన విత్తనాలు అందించండి...కల్తీ విత్తనాలు అరికట్టండి.
## కొత్త వంగడాలు కనిపెట్టేందుకు కృషిచేయండి.
## సాదారణ పంటలతో పాటు మిల్లెట్ పంటలపై ఆలోచించండి.
## ఆర్గానిక్,స్వల్పకాలిక పంటలపై అవగాహన కల్పించండి.
## గ్రామంలో పర్యటించి ...రైతుల్లో అవగాహన పెంచండి.
## రైతుల పాలాల్లో భూసార పరీక్షలు నిర్వహించండి.

**నంద్యాల ప్రతినిధి. జూలై 15 . (పల్లె వెలుగు ):**దేశంలో నంద్యాల అంటేనే సీడ్ హబ్ అనే పేరును కొందరివల్ల దేశంలో కల్తీ విత్తనాలు ఎక్కడ దొరికినా నంద్యాలలో మూలాలు దొరుకుతున్నాయని ,కల్తీ విత్తనాలు అరికట్టాలని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.నంద్యాల పట్టణంలోని నేషనల్ సీడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు.అక్కడ జరుగుతున్న విత్తన శుద్ధినీ పరిశీలించారు.ఆర్య మేనేజర్ మోహన్ రాజుతో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు.దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఏడాది నకిలీ విత్తనాలు అరికట్టడం,యూరియా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు.రైతులు బాగుంటేనే దేశం అభివ ృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల అంటేనే సీడ్ హబ్ గా పేరుగాంచింది అన్నారు.కొందరు స్వార్థపరులవల్ల నకిలీ విత్తనాలు తయారుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో నకిలీవిత్తనాలు ఎక్కడ దొరికినా మూలాలు నంద్యాలలో దొరుకుతున్నాయి అన్నారు.అధికారులు,రైతులు నకిలీ విత్తనాల సమాచారం ఇవ్వాలని కోరారు.నకిలీ విత్తనాలు ఏ ప్రాంతంలో విక్రయిస్తున్న అధికారులకు చేరవేయాలన్నారు.వ్యవసాయ అధికారులు అన్ని పరిశ్రమల్లో తనికీలు ముమ్మరం చేసి నకిలీ విత్తనాలు అరికట్టాలన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు.కల్తీ విత్తనాలు మార్కెట్లోకి తీసుకొచ్చి,నకిలీ విత్తనాలు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.కొత్త వంగడాలు స ృష్టించడంలో నంద్యాలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ,కొత్త వంగడాలు స ృష్టించాలని కోరారు.ప్రధానంగా అధికారులు గ్రామాల్లో పర్యటించి భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు.పొలాల్లో గతంలో సేంద్రీయ ఎరువులు వాడేవారని,ప్రస్తుతం రైతులు ఎరువులు అధికంగా వేస్తున్నారన్నారు.ఎరువులు అధికంగా వేయకుండా సేంద్రీయ ఎరువులు వాడేవిధంగా రైతులకు చెప్పాలన్నారు.సాధారణ పంటలు వరి,ప్రతి,మిరప,కంది,బుద్దులు కాకుండా మిలెట్స్ పంటలపై రైతులకు ఆసక్తి కల్పించాలన్నారు.రాగులు, సొజ్జలు,కొర్రలు తదితర వాటిని పండించేవిడంగా రైతులను ప్రోత్సహించాలన్నారు.ప్రజలు అధికంగా మిలెట్స్ వంటకాలను ఆదరిస్తున్నారన్నారు.రైతులు ఇలాంటి పంటలపై ద ృష్టి పెడితే రైతులు అనుకున్నదానికంటే మద్దతు ధర ఎక్కువగా వస్తుందని అన్నారు.ఏయే రాష్ట్రాల్లో రైతులు అధికంగా వేసిన పంటలు ఇతర ప్రాంతాల్లో ఉన్న అధికారులు రైతులకు తెలియజేస్తే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు ద ృష్టిపెట్టే విధంగా చేయాలన్నారు.అలాగే స్వల్ప కాలిక పంటలు 60,70 రోజుల్లో వచ్చే కొత్తిమిర,కరివేపాకు,ఆకు కూరలు,పందిరి పంటలు సొరకాయ, బీర,కాకర,చిక్కుడు,దొండ పంటలు పండిస్తే రైతులకు ఆదాయం ఎక్కువగా ఉంటుందన్నారు.పొలాల్లో పురుగుమందులు ఎక్కువగా చల్లకుండా సేంద్రీయ ఎరువులు వాడే విధంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు.విత్తనాలు దుకాణాల్లో కేజీ,4 కేజీల ప్యాకెట్లు దొరుకుతున్నాయి,విత్తన ప్యాకెట్లు సరైన సమయంలో విక్రయించకపోతే వాటి నీ తనికీలు చేయాలన్నారు.

వెలుగోడు రిజర్వాయర్ సందర్శించిన తర్వాత నేతలు గేట్లు ఎత్తి దిగువకు నీళ్ళు అందించడంతో రైతుల కళ్లలో ఆనందం కనపడుతుంది అన్నారు.దేవుడి దయవల్ల రైతులకు 20 రోజులు ముందు నీళ్లు విడిచిపెట్టడం అద ృష్టం అన్నారు.రైతులకు ప్రధాన సమస్య నకిలీ విత్తనాలు అరికట్టడం,యూరియా బ్లాక్ లో లేకుండా చర్యలు అధికారులు చేపట్టాలన్నారు.పూర్వం రైతులు పొలాల్లో సేంద్రీయ ఎరువులు వాడటంతో ఆరోగ్యంగా ఉన్నారన్నారు.పంటలకు ఎరువులు అధికంగా వాడడంతో ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని అన్నారు.అధికారులు నకిలీ విత్తనాలు విక్రయించేవారు భారతం పట్టాలని అన్నారు.

# విభజన హామీల అమలు కోసం జూలై 18 న ఛలో డిల్లీ.

### నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్. శివ.




**పల్లె వెలుగు నంద్యాల.** కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఈనెల 18న ఛలో డిల్లీ నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని డి వై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. డివైఎఫ్ఐ పట్టణ కార్యాలయం నందు ఛలో డిల్లీ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు అనేకం ఇచ్చారని కానీ నేటికి అవి అమలు దిశ కు చర్యలు చేపట్టడం లేదన్నారు.ముఖ్యంగా విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారు కానీ ఇప్పుడు అది ముగిసిన అధ్యయమని అంటున్నారు. తిరుపతిలో జరిగిన సభలో తిరుమల వెంకన్న సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదు సంవత్సరాల హోదా ఇస్తామని ఇప్పటికే ఏం లేదన్నారు.హోదా ఇవ్వకపోవడానికి కేంద్రానికి ఉన్న అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. దొనకొండలో పారిశ్రామిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, పరిశ్రమలు వస్తే వలసలు కరువు తీరుతుందని అన్నారు.32 మంది ప్రాణ బలిదానం తో ఏర్పరుచుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగుగులు వేస్తుందని అన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రం భాగస్వామ్యంలో కీలక భూమిక పోషిస్తున్న తరుణం లో ఇదే సరైన సమయం అని కేంద్రం పై ఒత్తిడి తెచ్చి విభజన హామీలు అమలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. ఏపీ అంటే అమరావతి,పోలవరమే కాదని విభజన హామీలు కూడా ఉన్నాయని,వెనుకబడిన ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం ముఖ్యమే అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.18న డిల్లీ లో జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నా లో యువత పాల్గొని జయప్రదం పిలుపునిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సహాయ కార్యదర్శి సాయి, అంజి, రమణ, సుదర్శన్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి కి అష్ట దళ పాద పద్మారాధన సేవ



**నంద్యాల ప్రతినిధి. జులై 15. పల్లె వెలుగు:**నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయంలో మంగళవారం భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి మంగళవారం అష్టదళపాద పద్మారాధన సేవ,108 స్వర? పుష్పములతో స్వామి కి అష్టోత్తర కార్యక్రమం నిర్వహించారు.మొట్టమొదటగా ఆదినాయకుడు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి పంచామ ృత అభిషేకం, అలంకరణ, హారతి నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు సభ్యులు పాల్గొన్నారు

# పిల్లల మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. జూలై 15 . (పల్లె వెలుగు):** శాంతిరామ్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్, నంద్యాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సైకియాట్రీ డా.సింధూజ “ పిల్లల మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల ప్రభావం” అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో ప్రచురించారు. ఈ సమావేశాన్ని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో గడివేములలోని జెడ్పి స్కూల్ విద్యార్థుల కోసం నిర్వహించారు.




# విద్యార్థిని హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి.

### వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుర్రం డేవిడ్ రాజ్

### స్థానిక గీతం జూనియర్ కాలేజీ ఆవరణంలో గుర్రం డేవిడ్ రాజ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ...




**ప్రొద్దుటూరు జూన్ 15 పల్లె వెలుగు** పొద్దుటూరు పట్టణంలోని గీతం జూనియర్ కాలేజ్ లో సెకండియర్ చదువుతున్న వైష?వి అనే విద్యార్థిని దారుణంగా హత్య చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి. విద్యార్థిని మ ృతికి కారణమైన నిందితులను పట్టుకొని శిక్షించేంతవరకు మేము ప్రభుత్వంపై పోరాటం చేస్తామని డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం మహిళల మీద, విద్యార్థుల మీద దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి.ఇలాంటి పునరావ ృతం కాకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఈ ప్రెస్ మీట్ లో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ పీటర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న దేవలాపురం లింగాపురం గ్రామాల్లో పి 4 గ్రామసభలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 19:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్నదేవరాపురం లింగాపురం గ్రామాలలో మంగళవారం పి 4 గ్రామసభలను నిర్వహించారు. లింగాపురం గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో ఇంచార్జి మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి రామక ృష? వేణి సమావేశాన్ని నిర్వహించారు. చిన్నదేవుల పురం గ్రామంలో తహసిల్దార్ పద్మావతమ్మ గ్రామసభను నిర్వహించారు. గ్రామసభలో అందరికీ మార్గదర్శిగా డబ్బు సహాయం లేకుండా బంగారు కుటుంబాలకు సాయం చేయడం అవగాహన కల్పించి బంగారు కుటుంబాలకు చేయూత ఇవ్వవలసిందిగా సమావేశంలో కోరారు. తర్వాత చిన్న దేవలాపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారపు రెడ్డి కుంట చెంచుగూడెం ను తహసిల్దారు సందర్శించారు. అక్కడ ఇరువురు చెంచు కుటుంబాలను తాసిల్దార్ దత్తత తీసుకున్నారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హేమంత సమీరా కూడా నారపు రెడ్డి కుంట చెంచుగూడెంను సందర్శించారు. అక్కడ చెంచు గర్భవతులను వైద్యాధికారి పరిశీలించారు. వైద్యాధికారి హేమంత్ సమీరా వెంట హెల్త్ అసిస్టెంట్ మోహన్ నాయక్, ఆశ వర్కర్లు ఉన్నారు.



# భూఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలి.

పోరుమామిళ్ల జూలై 15 పల్లె వెలుగు పోరుమామిళ్ల మండలంరంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలో కమ్మవారిపల్లి గ్రామనివాసి, రంగసముద్రం చెరువు నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి వీరచెంద్రా యుడు భూ ఆక్రమణపై సమగ్రమైన విచా రణ చేపట్టాలని వైస్సార్సీపి జిల్లా కార్య దర్శి చాపాటి లక్ష్మినారాయణ రెడ్డి తహ శీల్దార్ చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈసందరరేగాఆయనమాట్లాడుతూకోట్లరూపాయలతో కాంట్రాక్ట్ పను లు చేసే క్లాస్ -1 కాంట్రాక్టర్ తెల్లరేషన్ కార్డు లేని చెరుకూరి వీర చెంద్రాయుడు కీ 2017లో ఎలా డికేటి పట్టా మంజూరు చేశారనిప్రశ్నించారు. రంగసముద్రంగ్రామరె వెన్యూపొలం సర్వేనెంబర్ 75 లో విస్తీర?ం 3.22ఎకరాలు డికేటిపట్టాభూమివారికీఎలాసంక్రమించిందన్నారు.సర్వె నెంబర్ 62 లో 0.80 సెంట్లు. సర్వేనెంబర్ 63లో3.50 ఎకరాలు 10-10-2012నుంచి2019సంవ త్సరం వరకు చెరుకూరి చెన్నక ృష?య్య తండ్రి చెన్న కేశవులు పేరుతోఆన్ లైన్, అడంగల్,1బి,వెబ్ ల్యాండ్ నందునమోదై ఉంది.04-07-2019 లో చాటకొండు నాగ రాజు తండ్రి సూరయ్య పేరుతో ఆన్ లైన్ నందు నమోదైంది.2019 నుండి 2021 లో (14-04-2021లో) చాటకొండు నాగ రాజు తండ్రి సూరయ్య పేరుతో ఎన్ఓసి కాపీలు కలెక్టర్ ఆర్డర్ మేరకు రిలీజ్ కావడం,బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిష్టర్ చేయడం జరిగిందన్నారు. కానీఆర్మీ రిజర్వేషన్ పట్టా ఎన్ఓసి చేయా లంటే పది సంవత్సరములఅనుభవం ఉండిఉండాలి. ఇది ఎలా సాద్యం.దీనిపై సమగ్ర విచారణ చేసి దోషులపై పొలిసు చర్యలు తీసుకోవాలన్నారు.సర్వే నెంబర్ 136-5 లో విస్తీర?ం 5-00 ఎకరాలుసి.నాగ రాజు తండ్రి సూరయ్య పేరుతో ఆన్ లైన్ వెబ్ ల్యాండ్,మ్యానువల్ అడంగల్,1బి నందు నమోదు అయి ఉన్నది.ఇది కూడా ఆర్మీ రిజర్వేషన్ కలిగిన పట్టానే.అయితే ఒకే వ్యక్తికీ ఆర్మీ కోటలో రెండు సార్లుపట్టా లు ఇవ్వవచ్చా ?ఇతనికి మొదట సర్వె నెంబర్ 62లో 0.80 సెంట్లు. సర్వేనెంబర్ 63 లో 3.50 ఎకరాలు,మళ్ళీసర్వేనెంబర్ 136-5 లో విస్తీర?ం 5-00 ఎకరాలు ఎలా ఇస్తారు.దీనిపైన ,నాగరాజు పైన సమగ్ర పొలిసు విచారణ చేస్తే వాస్తవాలు వెలుగు లోకి వస్తాయన్నారు.పోరుమామిళ్ల చెరు వు నుంచి రంగసముద్రం చెరువులోకి సాగునీటి కోసం తీసిన పంట కాలువల వెడల్పు,పొడవులు రికార్డులమేరకుఎంత ఉన్నాయి.ప్రస్తుతం ఎంత వెడల్పు ఉంది. దానిని పూడ్చి అక్రమంగా నిర్మాణాలుచేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఈ కాలువ పై శ్రీ చైతన్య స్కూల్ దగ్గర నుండి చెరుకూరి చెంద్రాయుడు లాడ్జిదగ్గరవరకు ఏకంగా రూములు కట్టివ్యాపారాలుచేస్తూ బాడుగలు వసూలు చేస్తున్నారు. దీనిపైన సమగ్ర పొలిసు చర్యలు తీసుకోవాల న్నారు.



## ఉర్దూ జూనియర్ కళాశాల అభివృద్ధిపై నంద్యాల ముస్లిం జేఏసీ నిరసన.



పల్లె వెలుగు నంద్యాల. ఉర్దూ జూనియర్ కళాశాల అభివృద్ధి పై నంద్యాల ముస్లిం జేఏసీ నిరసన తెలిపారు . నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాదీ మరియు గౌరవ అధ్యక్షులు ఎస్ మహమ్మద్ అబులైస్ , అబ్దుల్ సమద్ లు ప్రభుత్వం జూనియర్ కళాశాల నంద్యాల సమస్యల గురించి జిల్లా కలెక్టర్, నంద్యాల కార్యాలయం లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా ఉర్దూ జూనియర్ కళాశాల నంద్యాలలో కొనసాగుతున్నా, ఇంకా కళాశాలకి స్థిరమైన భవనం నిర్మించబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాల క్రితమే కేంద్ర ప్రభుత్వం నిర్మాణ నిధులను మంజూరు చేసినా, ఇప్పటికీ భవనం నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ప్రస్తుతం ఈ కళాశాల పి ఎస్ సి %డ% కె వి ఎస్ సి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో కేవలం రెండు గదుల్లోనే నడుస్తోంది, ఇది విద్యార్థినుల మరియు అధ్యాపకుల అవసరాలకు పూర్తిగా అనుకూలంగా లేదని అన్నారు. ఇంకా, ఈ కళాశాలలో 150కి పైగా బాలికలు చదువుతుండగా, వారిలో చాలామంది గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చేవారని, వారి తల్లిదండ్రులు రోజువారీ ప్రయాణ ఖర్చులను భరించలేకపోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల కారణంగా చాలా మంది విద్యార్థినులు చదువు మానేస్తున్నారనే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 1.ఆర్థికంగా వెనుకబడిన బాలికల కోసం వసతి గృహం (హాస్టల్) ఏర్పాటుచేయాలని. ప్రస్తుతం 40 మంది విద్యార్థినిలు హాస్టల్ ప్రవేశం కొరకు సిద్ధంగా ఉన్నారని, కాబట్టి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని, స్థానిక బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో ఈ విద్యార్థినులను అకామడేట్ చేసేలా అధికారులకు ఉత్తర్వులు ఇవ్వాలనికోరారు. 2.ఆలస్యం చేయకుండా ఉర్దూ జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని నంద్యాల ముస్లిం జేఏసీ జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో మౌలన్న మౌలానా రహమతుల్లా, కో కన్వీనర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమము.

## రైతులు ప్రధాన మంత్రి పసల్ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి యమ్ ఏ ఓ.మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి.



ముద్దనూరు జూలై 15 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష?రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించి సాగు చేసిన పంటల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఇప్పటివరకు రైతులు మొక్కజొన్న 55ఎకరాలు,ప్రత్తి 40 ఎకరాలు చిక్కుడు 10 ఎకరాలు సాగు చేశామని రైతులు వ్యవసాయఅధికారికి వివరించారు. వర్షం పడితే మినుము,కంది విత్తనాలు సాగు చేస్తామని తెలిపారు.తదుపరి వ్యవసాయ అధికారి వెంకట క్రిష?రెడ్డి రైతులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి వివరించారు. వాతావరణం కు సంబంధించిన పంటలకు బీమా చెల్లించుటకు ఈ రోజు చివరి తేదీ అన్నారు. దిగుబడి ఆధారిత పంటలు సాగు చేసుకొన్న రైతులు ఈ నెల 31వ తేదీ లోపల పంటలకు ప్రీమియం డబ్బులు చెల్లించాలి అన్నారు.పంట ల భీమా రైతుకు ధీమా వంటిది అన్నారు. కంది పంటకి ఎకరానికి 36/- రూపాయలు ,మినుము కు 38/- రూపాయలు,ఎకరానికి,జొన్న పంటకు 38/-ఎకరానికి,అలాగే వరి పంటకి ఎకరానికి 84/-రూపాయలు చొప్పున రైతులు డబ్బులు కట్టాలి అన్నారు.అయితే పంట రుణాలు పొందే రైతులు సంబంధిత బ్యాంకు లోనే ప్రీమియం డబ్బులు చెల్లించాలి అని తెలిపారు.నాన్ లోని రైతులు ఏదేని కామన్ సర్వీస్ సెంటర్ లో గాని ,మీ సేవ కేంద్రం లో గాని అలాగే సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ను సంప్రదించి రైతు వాటా డబ్బులు చెల్లించాలి అన్నారు.తదుపరి రైతులకు పంటల భీమా కు సంబంధించిన కర పత్రాలను అందించారు.తదుపరి గ్రామంలో సాగు చేసిన ప్రతి పంటను పరిశీలించి రసం పీల్చే పురుగుల ఉధ ృతి ని గమనించి జిగురు అట్టలను అమర్చుకోవాలి అన్నారు

.రైతులకు నిత్యం అందుబాటులో ఉండి అన్ని సలహాలు సూచనలు అందిస్తున్నామని తెలిపారు.గ్రామంలో సాగు చేసిన పంట సాగు వివరాలను సిబ్బందికి తెలిపి నమోదు చేయించుకోవాలి అన్నారు.గ్రామంలో రైతులకు పక ృతి వ్యవసాయ పద్దతులను ఆచరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఏ.సుధాకర్ మరియు యమ్ పి ఈ ఓ బి.గంగయ్య, పక ృతి వ్యవసాయ సిబ్బంది ఆర్.రామ సుధ,ఆర్.సల్మా, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ కామేశ్వరి అమ్మవారికి ఆషాఢ మాసం సారె సమర్పణ.



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి మహానంది గ్రామానికి చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసం సారె సమర్పించారు. మంగళవారం మహానంది గ్రామానికి చెందిన అధిక సంఖ్యలో మహిళలు సారె తీసుకువచ్చారు.ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, అమ్మవారికి పట్టుచీర, పసుపు కుంకుమ, గాజులు, పసుపు కొమ్ములు, కొబ్బరికాయలు, సౌభాగ్య ద్రవ్యాలతో కూడిన వడిబియ్యం, గోరింటాకు, పళ్ళు, తమలపాకులతో సారె సమర్పించారు. వేదపండితులు రవిశంకర అవధాని నాగేశ్వర శర్మలు వేద మంత్రాలతో మహిళలు తీసుకొచ్చిన సారె ను స్వామి అమ్మవార్లకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో భవనాశి ఎల్లయ్య,లక్ష్మి సుధామణి దంపతులు భవనాశి రమణయ్య,మంజులవాణి దంపతులు వేంకటరమణ, సుహాసిని దంపతులు గంగిశెట్టి మల్లిఖార్జున,అమృత దంపతులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రపంచానికి సర్జరీ ని పరిచయం చేసింది మన దేశ ప్రాచీన వైద్యుడు సుశ్రుతుడు

### అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.చిట్టి నరసమ్మ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రపంచానికి సర్జరీ ని పరిచయం చేసింది మన దేశ ప్రాచీన వైద్యుడు సుశ్రుతుడు అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %డ% మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.చిట్టి నరసమ్మ అన్నారు. మంగళవారం ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం జులై 15 సందర్భంగా మెడికల్ కాలేజ్ ఆవరణంలోని సుశ్రుతుడు విగ్రహానికి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ లతో కలిసి పూలమాల వేయడం జరిగింది. క్రీ. పూ.600 సం. క్రితమే సింధూ నాగరికత ప్రాంతంలో సర్జరీలు సుశ్రుతుడు చేశాడని అప్పట్లోనే ప్లాస్టిక్ సర్జరీలు సైతం చేశాడని తెలిపారు. ప్లాస్టిక్ సర్జరీ హెచ్.ఓ.డి డా . మంజుల బాయి మాట్లాడుతూ ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవము మొట్టమొదటిసారిగా అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్స్ ఆఫ్ ఇండియా ప్రభుత్వాన్ని కోరగా జులై 15 ని అప్పటి మన్మోహన్ సింగ్ వారి ప్రభుత్వ హయంలో లో ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ డే జులై 15 ని ప్రకటించింది అని అప్పటి నుండే ప్రపంచ దేశాలన్నీ కూడా జులై 15 ని పాటిస్తున్నాయని తెలిపారు. తల వెంట్రుకల ప్రాంతం నుంచి అరికాలు వరకు ప్లాస్టిక్ సర్జరీ విభాగము సేవలందిస్తోంది అన్నారు.. వైష?వి నర్సింగ్ హోమ్ సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ భానుమూర్తి ప్లాస్టిక్ సర్జరీ విభాగపు లైబ్రరీ పుస్తకాల కొరకు 25 రూ వేల రూపాయల డొనేషన్, తన దగ్గర ఉన్న విలువైన పుస్తకాలను కూడా లైబ్రరీకి ఇచ్చారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సర్జరీ వార్డులో రోగులకు స్నాక్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రకాష్, ప్రొఫెసర్ దా.రాజా రవి కుమార్, వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ సాయి సుధీర్, డా.హరిచరణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డా. విజయ్ చంద్రమౌళి, డా. సింధు ప్రియాంకా, డా.పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## నిద్రావస్థలో వ్యవసాయ శాఖ



బండిఆత్మకూరు పల్లెవెలుగు జూలై 15: అక్రమంగా ఎరువుల నిల్వలు.. అందుకు తగ్గట్టుగా అనుమతులు లేవు.. ఇందుకు సంబంధించి తనిఖీలు నిర్వహించాల్సిన మండల జిల్లా వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నట్లు? వ్యవసాయ శాఖ మొత్తం నిద్రావస్థలో ఉన్నారా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ శాఖకు చెందిన రాష్ట్రస్థాయి తనిఖీ బృందం మంగళవారం నంద్యాల జిల్లాలో దాడులు నిర్వహించింది. దాడులలో భాగంగా బండి ఆత్మకూరులోని రెండు ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలను చేపట్టింది. ఓంకార రేశ్వర ఫర్టిలైజర్ కు సంబంధించి 12 లక్షల రూపాయల విలువ చేసే ఎరువులతో పాటు, దుర్గ భవాని ఫర్టిలైజర్ షాపులో 70 వేల రూపాయల విలువచేసే ఎరువులు ఉన్నట్టుగా గుర్తించారు. వీటికి సంబంధించి ఎలాంటి అనుమతులు, ధ్రువపత్రాలు లేవని కూడా గుర్తించారు. దాదాపు 72 మెట్రిక్ టన్నుల ఎరువులు అక్రమంగా నిలువ ఉంచారన్న విషయాన్ని కూడా తనిఖీ బృందం గుర్తించడం జరిగింది. ఫర్టిలైజర్ షాపులలో అక్రమంగా ఎరువుల నిలువ ఉంటే సంబంధిత అధికారి కానీ సహాయ సంచాలకులు కానీ జిల్లా వ్యవసాయ అధికారి కానీ ఎందుకు గుర్తించ లేదంటూ రైతులు చర్చించుకుంటున్నారు. ఫర్టిలైజర్ షాపులలో అక్రమ నిల్వలు ఉన్నట్లు అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ చర్యలు చేపట్టడంలో విఫలం అవుతున్నారు అని నైతికలు పేర్కొంటున్నారు. నాలుగు రోజుల క్రితమే నంద్యాల సహాయ సంచాలకులు ఆంజనేయ ఏ కోడూరు లోని వ్యవసాయ పరపతి సహకార సంఘాన్ని సందర్శించి ఎరువుల నిలువలను తనిఖీ చేశారు. ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పుకొచ్చారు. సహకార సంఘాన్ని సందర్శించి ఎరువుల నిల్వల తనిఖీ విషయంలో కనపరిచే శ్రద్ధ ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో ఎందుకు కనపరచడం లేదని రైతులు పేర్కొంటున్నారు.

## ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో ఎరువుల దుకాణాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు.మంగళవారం మండలంలోని బుక్కాపురం గ్రామంలో పురుగుల,ఎరువుల మందు దుకాణాలను కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహ రెడ్డి, విజిలెన్స్ ఎస్ఐ గోపాలుడు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.అనంతరం బైసాని ట్రేడర్స్ ఎరువుల, పురుగుమందుల దుకాణంలో ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను, వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు విక్రయించే ఎరువులు, పురుగుమందులు ఎమ్మార్పీ ధరకే అమ్మాలని తెలిపారు.ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించ కోవాలని, దుకాణాల యందు, గోడౌన్లలో స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియచేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. ఎరువులు, పురుగుమందులను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయించరాదని, ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రైతులకు తప్పకుండా ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించి వివిధరకాల వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి, నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

## స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా

నంద్యాల ప్రతినిధి. జూలై 15 . (పల్లె వెలుగు ):అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఏపీ అన్ని జిల్లాల బాధ్యులు సభ్యులు అందరు నంద్యాల తాసిల్దార్ కార్యాలయం పక్కన బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా 15 వ తేదిన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు. పుల్లారెడ్డి ప్రసాద్ రెడ్డి బాలనాగిరెడ్డి సుబ్బారెడ్డి సుబ్బరాయుడు జయప్రకాష్ శ్రీనివాస్ రెడ్డి పురుషోత్తం రెడ్డి లక్ష్మీనారాయణ ఆనందం తో పాటు వందలాదిమంది పెన్షనర్లు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశా రు. ధర్నా నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. శాంతియుత ధర్నాలో మన అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు విజయవంతం కావటం విశేషం. పెన్షనర్ల డిమాండ్లు:కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో బాటు ప్రవేశపెట్టిన వేలిడేషన్ అమెండ్మెంట్ ను రద్దు చేయాలి, ఈ సవరణ అమలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు పెన్షనర్లు మాత్రమే కాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కూడా నష్టపోయే అవకాశం ఉంది కావున మన ఈ ఫైనాన్స్ బిల్లును అమలు కాకుండా నిలువరించవలసిన అవసరం ఉంది.కేంద్రంలో 8వ పే కమిషన్ వెంటనే నియమించాలి మన రాష్ట్రంలో 12వ పే కమిషన్ కూడా వెంటనే నియమించారు తక్షణం ఐ ఆర్ ప్రకటించాలి.పెండింగ్లో ఉన్న అన్ని బకాయిలు ,డిఆర్ బకాయిలు క్షమించ చెల్లించాలి.ఉద్యోగ పెన్షనర్లకు కాంప్రహెన్సివ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీము ను అమలు చేయాలి 5. రైల్వే మరియు విమాన టికెట్లలో సీనియర్ సిటిజన్ రాయితీలను తిరిగి అమలు చేయాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15 సంవత్సరాల కాలం నుండి తగ్గించి 11 సంవత్సరాలు కు తగ్గించాలి. పై డిమాండ్లు దేశ వ్యాప్త అమలు చేయాలని ఈ ధర్నా నిర్వహించారు.రెండవ దశలో 17-9- 25 న 11 గంటల నుండి ఒంటిగంట వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టబడుతుందన్నారు.



## బాపురంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



నంద్యాల ప్రతినిధి. జూలై 15 . (పల్లె వెలుగు):తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో హాలహర్వి మండలం,బాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.మొదటిరోజు సుంకయ్య స్వామిచే శ్రీమద్రామాయణంపై ధార్మిక ప్రవచనం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు జరిగాయి. ధార్మిక వ్యాప్తిలో భాగంగా బాపురం నందు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, శనివారం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపిటిసి సభ్యులు ప్రహ్లద రెడ్డి, శ్రీరామాలయం కమిటీ అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బసవరాజు, ప్రధాన కార్యదర్శి చిదానంద, కోశాధికారి పార్థన్న తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నియోజకవర్గ మండల స్థాయి బ్యాంకర్ల ఉమ్మడి సమావేశం.

**నంద్యాల ప్రతినిధి:: జులై 15 (పల్లె వెలుగు)** నంద్యాల నియోజకవర్గం – మండల స్థాయి బ్యాంకర్ల ఉమ్మడి సమావేశం జూలై 15, 2025న నంద్యాల లోని పి జి ఆర్ ఎస్ హాలులో జరిగింది. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ – ఎం. రవీందర్ కుమార్, డిడిఎం నాబార్డ్ – కె.ఆర్ డి కార్తీక్, పి డి ఆర్ డి ఏ –వైబి శ్రీధర్ రెడ్డి, విద్యుత్ శాఖ డి ఈ, నంద్యాల మరియు గడివేముల మండలాల ఏ ఈ.లు, నంద్యాల నియోజకవర్గంలో పనిచేస్తున్న బ్యాంక్ మేనేజర్లు, వెలుగుమరియు మెప్మా సిబ్బంది, వ్యవసాయం మరియు ఉద్యానవన శాఖ సిబ్బంది ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎల్ డి ఎం: బ్యాంకులు కొనసాగుతున్న జనసురక్ష శిబిరాల్లో చురుకుగా పాల్గొనాలి మరియు పాత ఖాతాల రీ కేవైసీని మెరుగుపరచాలి, డోర్మాంట్ ఖాతాల యాక్టివేషన్ మరియు పి ఎం జె జె బై, పి ఎం ఎస్ బి వై మరియు ఏపీ వై భీమా పథకాలతో అన్ని ఖాతాలను కవర్ చేయాలి. అన్ని బ్యాంకులు అర్హత కలిగిన కౌలు రైతులకు పంట రుణాలు, పశుసంవర్ధక మరియు మత్స్య ఫైనాన్స్‌కు ఆర్థిక సహాయం చేయాలి. పి ఎం ఎఫ్ బి వై కింద అర్హత ఉన్న అన్ని పంట రుణాలను బ్యాంకులు గడువులోపు కవర్ చేయాలి.

డి డి ఎం నాబార్డ్: బ్యాంకులు రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు, వ్యవసాయ కాలపరిమితి రుణాలు, వ్యవసాయ క్లినిక్‌లు మరియు వ్యవసాయ వ్యాపార కేంద్రాలకు, కొత్త కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి మరియు ఉద్యానవన మరియు పాడి పరిశ్రమకు ఆర్థిక సహాయం మెరుగుపరచాలి. డి డి ఈ ఏ పీ ఎస్ పి డి సి ఎల్ నంద్యాల: పీఎం మఫ్త్ బిజిలి యోజన కి ఆర్థిక సహాయం కోసం బ్యాంకులు మద్దతు ఇవ్వడం ప్రారంభించాయి, అయితే, మాకు అన్ని బ్యాంకుల నుండి చాలా మద్దతు అవసరం. బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఎస్బిఐ సహాయంతో పాండురంగపురం గ్రామాన్ని పి ఎం సోలార్ గ్రామంగా మార్చాలని వారు యోచిస్తున్నారు. పి.డి డిఆర్డిఏ, వై.బి. శ్రీధర్ రెడ్డి: బ్యాంకులు ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న ఎం సి పిలను క్లియర్ చేసి, మహిళలకు ఎస్ హెచ్ జి ఫైనాన్స్‌ను పంపిణీ చేయాలి. జిల్లాలో మహిళల నేతృత్వంలోని




ఎంటర్‌ప్రైజెస్ ఫైనాన్స్‌ను కూడా మెరుగుపరచాలి. వివిధ బ్యాంకు మేనేజర్లు ఈ క్రింది సమస్యలను వ్యక్తం చేశారు: కొన్ని భూములలో 1%దీ% ఉత్పత్తి కాకపోవడం, కొన్ని సందరాల్లో, ల్యాండ్ ఛార్జ్ పోర్టల్ కొత్త పాస్ పుస్తకాల రికార్డులను చూపించడం లేదు, ఛార్జ్ స ృష్టించబడిన భూములను చట్టబద్ధమైన వారసులకు అమ్ముతున్నారు / బదిలీ చేస్తున్నారు. ఎస్ హెచ్ జి లు మరియు టిడ్కో రుణాల రికవరీలో మెప్మా విభాగం మద్దతు ఇవ్వడం లేదని కూడా వారు వ్యక్తం చేశారు..

# ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలు, ఎరువులు పురుగు మందులను మాత్రమే విక్రయించాలి.



**గడివేముల పల్లెవెలుగు దిన పత్రిక** నంద్యాల జిల్లా గడివేముల మండలంలో వ్యవసాయ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి తనిఖీ బ ృందం గడివేముల మండలం లోని పలు పురుగుమందులు ,ఎరువుల దుకాణాలను మరియు విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ తనిఖీలో రాష్ట్ర స్థాయి తనిఖీ బ ృందం సహాయ వ్యవసాయ సంచాలకులు కమలాపురం నరసింహారెడ్డి మరియు విజిలెన్స్ ఎస్సై అనంతపురం జి. గోపాలుడు, మండల వ్యవసాయ అధికారి గడివేముల జి . కె. పవన్ కుమార్ కలిసి పలు విత్తన ,ఎరువుల మరియు పురుగుమందుల దుకాణాలలో మరియు గోడౌన్లలో తనిఖీ చేసి విత్తనా మరియు ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను, వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా జయలక్ష్మి ఏజెన్సీస్ మరియు శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ నందు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి తనిఖీ బ ృందం నరసింహారెడ్డి మరియు జి. గోపాలుడు మాట్లాడుతూ విత్తన చట్టం మరియు ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించు కోవాలని దుకాణాల యందు మరియు గోడౌన్ల యందలి స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియచేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్లు మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని, ఎరువులను విత్తనాలను మరియు పురుగుమందులను ఎం ఆర్ పి ధరల కంటే అధికంగా విక్రయించరాదని, ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన విత్తనాలు ,ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని హెచ్చరించడం జరిగింది మరియు నంద్యాల జిల్లాకు కేటాయించిన ఎరువులను నంద్యాల జిల్లాలోనే విక్రయించాలని హెచ్చరించడం జరిగింది. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీలు ఇకముందు కూడా నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు.

# ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్





## లక్ష్మీ నగర్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్ ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన మంచిని వివరించిన మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంత ృప్తిగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 24వ వార్డు లక్ష్మీ నగర్లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివ ృద్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. ఏడాది కాలంలో మీకు ఎమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని అడిగారు. అనంతరం మంత్రితో స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు తమకు అందుతున్నాయని బదులిచ్చారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికివందనం పథకాలు తమకు వర్తించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వార్డులో పేరుకుపోయిన సమస్యలు కూడా పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి టి.జి భరత్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎన్నికల సమయంలో మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని, తల్లికి వందనం, అన్నా క్యాంటిన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. రాయలసీమను అభివ ృద్ధి చేసేందుకు ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు వయస్సుని ఉద్దేశించి వైఎస్ఆర్సిపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు వైఎస్ఆర్సిపి నేతలు తప్ప మరెవరు చేయరన్నారు. ఇప్పటికే ప్రజలు వీరికి 11 సీట్లు ఇచ్చారని.. ఇలాంటి వైఖరి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో అవి కూడా దక్కవన్నారు.

# సంత జూటూరు పికప్ ఆనకట్ట నుండి కేసికి 1000 క్యూసెక్కుల నీరు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 15 :** కర్నూలు కడప కాల్వకు సంత జూటురు పికప్ ఆయన కట్టడం ద్వారా 1000 క్యూసెక్కుల నీటి విడుదల జరుగుతుందని సంబంధిత అధికారులు మంగళవారం సాయంత్రం పేర్కొన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు పికప్ ఆనకట్ట నుండి కర్నూలు కడప కాల్వకు నీరు విడుదల అవుతూ ఉంది. రెండు రోజుల క్రితం నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఐఏ బి సమావేశంలో నీటి విడుదల విషయంలో చర్చించడం మేరకు ఆ రోజు అర్ధరాత్రి నాటి నుండి నీరు విడుదల అవుతూ ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి బనకచర్లకు 20వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతూ ఉండగా అందులో 15 వేల క్యూసెక్కుల నీరు వెలుగోడు రిజర్వాయర్కు వెళుతూ ఉంది. మిగతా వెయ్యికి క్యూసెక్కుల నీరు కర్నూలు కడప కాల్వకు విడుదల అవుతూ ఉండగా, మిగిలిన నాలుగు వేల క్యూసెక్కుల నీరు నిప్పుల వాగుకు వెళుతూ ఉంది. 1000 క్యూసెక్కుల మేర కర్నూల్ కడప కాల్వలో నీరు ప్రవహిస్తూ ఉండగా కాలువలో ఐదు అడుగుల సామర్థ్యంలో నీరు ఉండవచ్చునని అధికారులు పేర్కొంటూ ఉన్నారు. అయితే పై ప్రాంతాలలో అంటే కరా?టక మహారాష్ట్ర ప్రాంతాలలో వర్షాలు తగ్గిపోవడంతో శ్రీశైలం డ్యాం లో ఇన్ ఫ్లో తగ్గిపోవడంతో ఉన్న ఒక్క గేటు కూడా మూసివేయడంతో రైతులు ఆందోళన చెందుతూ ఉన్నారు. ప్రస్తుతం వర్షాలు పడకపోతే మా పరిస్థితి ఏమిటి అని అన్నదాతలు దిగులు చెందుతూ ఉన్నారు. మరోవైపు వెలుగోడు రిజర్వాయర్ నుండి తెలుగు గంగ కాల్వకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆర్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ నీటిని విడుదల చేయడంతో గంగ కాలువ కింద ఉన్న రైతాంగం ఆనంద పడుతున్నారు.

# మధ్యవర్తిత్వంతో సమయం వృధా కాదు

**నంద్యాల ప్రతినిధి:: జులై 15 (పల్లె వెలుగు)** వివిధ కేసుల్లో మధ్యవర్తిత్వం చేయడం ద్వారా సమయం వ ృధా కాదని త్వరితగతిన ప్రయోజనం చేకూరుతుందని మండలం లీగల్ సెల్ చైర్మన్, మూడోఅదనపు జిల్లా జడ్జి అమ్మన రాజు పేర్కొన్నారు.మంగళవారం కోర్టు భవనంలో మీడియేషన్ ఫర్ ద నేషన్ కార్యక్రమంలో భాగంగా విలేకరులకు మధ్యవర్తిత్వం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి అమ్మన్న రాజా మాట్లాడుతూ మార్గదర్శకం వల్ల సమస్య సామరస్య పూర్వకంగా కేసులను పరిష్కరించుకో వచ్చున్నారు.పెండింగ్లో ఉన్న ఆయా సంస్థల సివిల్ కాంపౌండ్,క్రిమినల్ కేసులు రాజీ పడదగ ఇతర కేసుల గురించి గుర్తించి వాటి పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఉపయోగపడుతుంది అన్నారు.ఈనెల 10వ తారీఖు నుంచి 16వ తారీకు వరకు మధ్యవర్తిం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందిన సీనియర్ న్యాయవదులు రామచంద్రరావు,సాయి స్వరూప్ లు మధ్యవర్తిత్వంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టుల్లో ఏళ్ల తరబడి కేసులు పెండింగ్లో ఉన్నాయని,కక్షిదారులు ఆహ్లాదకర వాతావరణం లో మధ్యవర్తిత్వం ద్వారా రాజీ పడితే సమయం,డబ్బు,ఆదాముతుందన్నారు.కేసుల రాజికి ప్రత్యేక న్యాయవాదులను, అనుభవంగ్నల సేవలు ఆధ్వర్యంలో వినియోగించవచ్చు. మధ్యవర్తిత్వంలో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. రాజీదారుల మధ్య మాత్రమే రహస్యంగా కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని వారు తెలిపారు. విరుపక్షాల మధ్య అంతరాల తొలగించుకోవచ్చని, మాటలు లేని పరిస్థితి తొలగి మనసులోని భావన తెలియజేసే అవకాశం మధ్యవర్తిత్వంలో ఉన్న విషయం అన్నారు. పరస్పరం గౌరవం, కాలయాపన లేని వివాద పరిష్కారమని ఇటువంటి కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెటిల్మెంట్ అయిన తర్వాత కోర్టు జడ్జిల ఆధ్వర్యంలో చట్టప్రకారం అవార్డు ఇవ్వబడుతుందని తెలిపారు. పైకోర్టులకు అప్పి లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్రికప్రతినిధులు ద్వారకానాథ్, నరసింహులు, కుమార్, రాజశేఖర్, సాయి ఇమ్రాన్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు పాల్గొన్నారు నేడు వన్ కే వాక్ ర్యాలీని



విజయవంతం చేయండి.మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వన్ నేషన్ –మీడియేషన్ కార్యక్రమం పై వన్ కే వాక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మెడియేషన్ ప్రతినిధులు వెదుర్ల రామచంద్రరావు, సాయిస్వరూప్ లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్జీలు, రిటైర్డ్ జడ్జిలు న్యాయవాదులు,ఎన్జీవోస్,స్టేట్ హెూల్డర్స్, , న్యాయపరిక్షణసభ్యులు , ప్రజలు హాజరు అయి విజయవంతం చేయాలని పిలిపునిచ్చారు.

# రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావు సస్పెండ్.



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావును ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధులు దుర్వినియోగము తదితర అభియోగాలపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయన స్థానంలో రుద్రవరం మూడవ సచివాలయం పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున రెడ్డి కి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి రికార్డులు అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రఫీని ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తాలూకా ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు మల్లెల లక్ష్మీదేవి, నాయకులు చుక్క శివలింగం, నందవరం బాలు, తదితరులు బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మహమ్మద్ రఫీని శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మిలీనియం బాప్టిస్ట్ సంఘ రజితోత్సవ ప్రారంభం ఉత్సవములు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ నగరంలో ఉద్యోగ నగర్ లో ఉన్న మిలీనియం చర్చి నందు ఈరోజు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు సిల్వర్ జూబ్లీ ప్రారంభోత్సవ ఉత్సవ సందరరేలో భాగంగా కర్నూలు జిల్లా నంద్యాల జిల్లా దైవ సేవకుల తో ప్రార్థన సదస్సును ప్రారంభించారు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ సంఘం కాపరులు దైవ సేవకులు 500 మందితో ఈ ప్రార్థనా సదస్సును హాజరైనారు మిలీనియం బాప్టిస్ట్ చర్చి 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందరరేగా వచ్చే సంవత్సర%శీ% జూన్ 30వ తేదీ వరకు ఈ సిల్వర్ సిల్వర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని మిలీనియం బాప్టిస్ట్ సంఘ ఫౌండర్ సంఘ కాపరి కేజే విజయ్ కుమార్ అన్నారు మిలీనియం సంఘము ఉద్యోగ నగర్ లో 24 సంవత్సరాల క్రితం స్థాపించబడిందని షరీఫ్ నగర్ ఉద్యోగ నగర్ ముజఫర్ నగర్ నందు నివసిస్తున్న క్రైస్తవ కుటుంబాలను దైవ మార్గంలో నడిపించే దిశగా క ృషి చేస్తున్నానని 40 సంవత్సరముల నుండి దైవ సేవకే అంకితం అయ్యా అని దైవ మార్గము దైవ సందేశం ప్రతి ఇంటికి చేరవేయాలని ఉద్దేశ్యంతో 24 సంవత్సరాల క్రితం ఈ మిలీనియం బాప్టిస్ట్ చర్చి స్థాపించబడినదని అప్పటినుండి ఇప్పటివరకు సంఘ పరిచర్య చేస్తూ ఉన్నామని ఈ సంఘ పరిచర్యలో భాగంగా ఇప్పటివరకు మిలీనియం బాప్టిస్ట్ సంఘం తరపున ఐదు అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి దైవ సేవ చేస్తున్నామని ఈ సేవలో భాగంగా బైబిల్ కళాశాల ను ఏర్పాటు చేసి 1050 మంది వరకు శిక్షణ ఇచ్చి దైవ సేవకులుగా తీర్చిదిద్దడం జరిగిందని 40 సంవత్సరముల నుండి సువార్త సేవను ప్రకటిస్తున్నానని కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామము ప్రతి మండలము ప్రతిపల్లె కు సువార్తను చేరవేశానని అనంతపురం జిల్లాలో కూడా సువార్త ప్రకటిస్తున్నామని మూడు సంవత్సరముల క్రిందట మిలీనియం ట్రస్ట్ ను ప్రారంభించామని ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు, రోగులకు, వ ృద్ధులకు అనాథ బాల బాలికలకు మా వంతుగా సేవలు చేస్తున్నామని తన దైవ సేవకు గుర్తించి 2014లో ప్రభుత్వము సేవ విభూషణ్ అనే బిరుదును ఇచ్చినారు అలాగే బైబిల్ టీవీ వారు క్రీస్తు రత్నాలు బిరుదును ఇండిపెండెంట్ బిషప్ స్ కౌన్సిల్ వారు క్రైస్తవ విశిష్ట రత్న అనే బిరుదును ఇచ్చారు అని అన్నారు ఈ రజితోత్సవమును ముఖ్య అతిథిగా విచ్చేసిన ది మోస్ట్ రైట్ రెవరెండ్ డా. జోహానస్ గోరంట్ల ఓ ఎస్ డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో ప్రారంభించారు అనంతరం దైవ సందేశం అందించారు ఈ కార్యక్రమము మిలీనియం బాప్టిస్ట్ సంఘము సంఘ కుటుంబంలు స్త్రీల సమాజం, సంఘ పెద్దలు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

# డ్రోన్ కెమెరాతో ట్రాఫిక్ పరిశీలన.





### ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి. ట్రయల్ రన్ ను పరిశీలించిన...ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం డ్రోన్ కెమెరాలను వినియోగిస్తు న్నట్లు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనుషరుద్దీన్ తెలిపారు. కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ డ్రోన్ కెమెరాతో ట్రయల్ రన్ ను పరిశీలించారు.

**ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ...** నిబంధనలు పాటించని వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామన్నారు. ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లను గుర్తిస్తామన్నారు. ప్రధాన సర్కిళ్లతోపాటు ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంత్రాలలో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తామన్నారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, వివిధ కాలనీల్లోని వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై ప్రధాన ద ృష్టి సారిస్తున్నామన్నారు.ట్రాఫిక్ జామ్ కాకుండా డ్రోన్ల ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఇరుకు రోడ్లలలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో పరిశీలన చేసి సమీక్షించారు. మైనర్ డ్రైవింగ్‌ను నియంత్రించడానికి కూడా నిఘా పట్టిష్టం చేశామన్నారు. కర్నూల్ నగరంలోని రాజ్ విహార్, బుధవారపేట, సి .క్యాంప్, గాయత్రి ఎస్టేట్స్, బళ్లారి చౌరస్తా మరియు ఇతర ముఖ్యమైన జంక్షన్లలో ట్రాఫిక్ రద్దీని తొలగించడానికి డ్రోన్ కెమెరా తో ట్రయల్ రన్ నిర్వహించారు.

## రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమన్న ఎమ్మెల్యే



**సిబెళగల్ పల్లె వెలుగు జూలై 15** మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సి బెళగల్ మండలం ముడుమాల, ఈర్లదిన్న, సింగవరం గ్రామలలో బూతు నెంబర్ 11,12,13,14,15 లో 14వ రోజు సి బెళగల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మండగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కరపత్రాలతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి,సంక్షేమం గురించి తెలియజేశారు.ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, త్రాగునీటి సమస్య లేకుండా చేసినటువంటి ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం.గత వైసిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక బీహార్ రాష్ట్రంగా మార్చినటువంటి దుర్మార్గమైన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం,గత వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, ఎస్సీ,ఎస్టీల, పైన దాడులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక గంజాయి రాష్ట్రంగా మార్చిన దుర్మార్గమైన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక్క ఆర్థిక సంపద కలిగిన రాష్ట్రంగా ఉండడానికి మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాత్రి పగలు కష్టపడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక స్వరా?ంధ్ర రాష్ట్రముగా తీర్చిదిద్దడానికి ఎంతో కష్టపడుతున్నాడని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు,పాల్గొనడం జరిగింది.

# రాక్షస పాలన పోయింది.... చంద్రన్న రాజ్యం వచ్చింది





### గ్రామాలు అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదాం

**ఆదోని రూరల్ పల్లె వెలుగు జులై 15 న్యూస్:** రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రన్న రాజ్యం వచ్చిందని, ఏపీ సీడ్ చైర్మన్, అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, మహిళ నాయకురాలు గుడిసె కృష?మ్మ అన్నారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ సీడ్ చైర్మన్, అబ్జర్వర్ ధర్మవరం సుబ్బారెడ్డి, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు హాజరయ్యారు. వారందరికీ మహేష్ యాదవ్ స్వగ ృహంలో ఘనంగా పూలమాలలు వేసి సత్కరించడం జరిగింది.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివ ృద్ధి చెందాలంటే టిడిపి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర అభివ ృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు క ృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నాయకులు అందుకు అనుగుణంగా పని చేయాల్సి ఉందని తెలిపారు. లోటు బడ్జెట్ తో ఉండే రాక్షస పాలన కొనసాగించిన అదరకుండా, బెదరకుండా ఈ రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడుపుతున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని, తండ్రి అడుగుజాడల్లోనే తనయుడు నారా లోకేష్ కూడా తనదైన శైలిలో అభివ ృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు. తెలుగు దేశంలో కష్టపడిన ప్రతి కార్యకర్త కూడా గుర్తింపు ఉంటుందని,క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం అని వారన్నారు. గ్రామాలు మరింత అభివ ృద్ధి చెందాలంటే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గం లో ఉన్న అన్ని పంచాయతీల్లో కూటమి నాయకుల జెండాలను ఎగురవేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూటమి ది ఉంది కాబట్టి సర్పంచులుగా మీ గ్రామాలలో కూటమి నాయకులు ఎన్నికైతే మీ గ్రామాలు మరింత అభివ ృద్ధి చెందుతాయని గ్రామ ప్రజలకు తెలియజేశారు.. ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రతి కార్యకర్త నాయకులు ముందు వచ్చి వారి సమస్యలు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపుదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రంగస్వామి నాయుడు, ఉమ్మే సలీం, నీలకంఠప్ప, రంగన్న, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, రైతు సంఘం నాయకులు అయ్యన్న, చాగి మల్లికార్జున, నెట్టేకల్ టిడిపి నాయకులు మహేష్ యాదవ్, మహానంది యాదవ్, కేశవ్ యాదవ్, భీమ్ రెడ్డి యాదవ్, వీరారెడ్డి యాదవ్, బాలు యాదవ్, శేఖర్ యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత కందులు జొన్నలు మినుములు మినీకిట్స్ ని అందజేసిన చేసిన వ్యవసాయ అధికారి



**సి.బెళగల్ పల్లె వెలుగు జూలై 15** మంగళవారం సి బెలగల్ మండలంలోని మండల రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు చేస్తున్నటువంటి పంటల యొక్క యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా అధిక మొత్తంలో ఈ ఖరీఫ్ సీజన్లో పత్తి పంట సాగు చేశారు కావున రైతు సోదరులు కచ్చితంగా పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు. గులాబి రంగు పురుగు నివారణకు ఎకరం నకు 8 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి.సాముహికంగా వాటిని ఆకట్టుకునెందుకు ఎకరానికి 20 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు అదే విధంగా ముందుగా వేప నూనె 10000 పి పి యం ఒక మిల్లీలీటర్ ,లేదా 1500 పి పి యం 5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకొవాలి అన్నారు. తర్వాత ఫైరీ డోనిల్ అనే పురుగుమందును రెండు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి, దానితోపాటు క్లోరోపైరిఫాస్ 50 శాతం ఈసీ ఉన్న పురుగుమందును 0.5 ఎం ఎల్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు ఉచిత కందులు, జొన్నలు మరియు మినుము మినికిట్స్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఒ హిమబిందు మరియు విఎఏ ఆసిఫ్ పాటు మరియు రైతు రామాంజనేయులు, రాజు, రామలింగు ,వెంకటేష్ సోదరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని వైష్ణవి మృతి పై సమగ్ర విచారణ చేసి, హనుమాన్ గుత్తి లోకేష్ పై కఠిన చర్యలతో పాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారము తగిన చర్యలు తీయాలని

### విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంచార్జ్ డిప్యూటీ తాసిల్దార్ సుదర్శన్ గారికి వినతిపత్రం అందజేత



**ప్రొద్దుటూరు జూలై 15 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు పట్టణం లోని సర్వకట్ట వీధిలో నివాసముండే కొండయ్య కుమార్తె వైష?విని ప్రేమ పేరుతో నమ్మించి మైనర్ బాలికను అతి దారుణంగా కిరాతకంగా గండికోట ప్రాంతంలో చంపిన సంఘటన లో లోకేష్ ను వెంటనే పోలీసు వారి కస్టడీలో విచారణ చేసి ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేయడం శారీరక ఇబ్బందులకు గురి చేయడం మాట వినకపోతే చంపడం ఈ సమాజంలో పరిపాటిగా మారాయని ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా కిరాతకులను వెంటనే కఠినమైన చట్టాలను అమలు పరచాలని మరొకసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వ సహాయం ద్వారా ఆదుకోవాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిప్యూటీ తాసిల్దార్ సుదర్శన్ గారికి పి ఎస్ వై ఎఫ్ (ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య )రాష్ట్ర కన్వీన ర్ ఓబులేష్ కత్తి, ఎన్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్,మాల మహానాడు (చెన్నయ్య వర్గం) జిల్లా అధ్యక్షులు జైషా'ది భాస్కర్ ల ఆధ్వర్యంలో జరిగిన సంఘటనపై ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాలని ఆ విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని చదువులో ఎంతో ప్రావీణ్యం కలిగిన వైష?వి లాంటి అమ్మాయిలకు మరొక సంఘటన ఇలా జరగకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్,అవగాహన సదస్సు లాంటివి ఏర్పాటు చేసి అమ్మాయిల్లో చైతన్యం నింపేలా గునా చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా నాయకులు ప్రొద్దుటూరు ఇంచార్జ్ డిప్యూటీ తాసిల్దార్ గారిని కోరుతూ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు యోగేంద్ర,ఎర్రిపోతుల సుధాకర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఐఎన్ టియుసి నాయకులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ను మంగళవారం ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఆధ్వర్యంలో కలవడం జరిగింది. బతుకన్న మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఐ ఎన్ టి యు సి యూనియన్ వీధి దీపాలు మరమ్మతులు చేసే నగరపాలక కాంట్రాక్ట్ ఉద్యోగులతో కలిసి వారి యొక్క సమస్యల కోసము మున్సిపల్ కమిషనర్ ను కలవడం జరిగిందని దీనికి గాను మున్సిపల్ కమిషనర్ మీ సమస్యలు నేను చర్చిస్తా మీ జీతాల విషయం తెలుసుకుంటా నాలుగు నెలలు జీతాలు ఎందుకు ఇవ్వడం లేదు అనే దాని గురించి తెలుసుకొని చెబుతా అని అన్నారు. దీనికి గాను ఎంప్లాయిస్ అంతా సంతోష పడుతూ మా న్యాయమైన కోరికలు త్వరలోనే పరిష్కరించండి అని కమిషనర్ గారికి విన్నవించుకోవడం జరిగింది. కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షుడు ఆర్ ప్రతాప్, మున్సిపాల్ ఎంప్లాయిస్ తరపున ఆర్ సురేష్ మొదలగు కార్మికులు కలవడం జరిగింది.

# విద్యార్థులు కు మొబైల్ సైబర్ నేరాలపై మానసిక ఒత్తిడి విద్య వైద్య గురించి అవగాహన..




### ముఖ్యఅతిథిగా డాక్టర్ సింధుజ ఎండి.( సైకాలజిస్ట్)

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** ,గడివేముల మండల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8,9,10వ తరగతి విద్యార్థులకు సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ వాడకల గురించి జిందాల్ సిమెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్. సింధుజ ఎండి, శాంతిరామ్ మల్టీ స్పెషలిటీ జనరల్ హాస్పిటల్ నంద్యాల డాక్టర్ సింధుజ మాట్లాడుతూ సోషల్ మీడియా ఉపయోగాలు వాటి అనర్థాల గురించి, విద్యార్థులు జీవితంలో విజయం సాధించాలంటే సానుకూల ద ృక్పథం, క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల కలిగి ఉండాలని తెలిపారు.సుధా చంద్రన్, స్టీఫెన్ హాకింగ్ , హెలెన్ కెల్లర్ లాంటి వారు విజయం సాధించడానికి ఈ లక్షణాలే ముఖ్య కారణం అని,

అలాగే విద్యార్థులు చదివినది గుర్తుకు రావటం లేదని, మంచి మార్కులు రాలేదని, పరీక్షలను తలచుకొని, ఫైయిల్ అయితే తల్లిదండ్రులు ఏమంటారో ని మానసికంగా ఆందోళన చెంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. కావున విద్యార్థులు ఎప్పుడు అధైర్య పడకూడదని, మానసికంగా ఆందోళన చెందినపుడు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లు కిరణ్ 1800 599 0019, ఆసరా 09820466726, వన్ లైఫ్ ఫౌండేషన్ 07893078930 మదలగు వాటిని సంప్రదిస్తే తక్షణ సహాయం అందిస్తారని, ఈ నంబర్ల ద్వారా దాదాపు 1300 మంది సైక్రియాటిస్టులు, సైకాలిజిస్టులు, వ ృత్తి నిపుణులు తమ సందేహాలను తీర్చి మానసిక ఆందోళనను తగ్గిచేందుకు తోడ్పడతారని మానసిక వికాసం తో పటు మనోధైర్యం ను ఎలా పెంపొందిచుకోవాలి, తెలుపుతూ ముఖ్యంగా రోజువారీ జీవన విధానంలో డోస్ అనే హార్మోనులు పెంచుకోవాలని అంటే, డాపమిన్ తమను తాము ఉత్సాహపరుచుకోవడం, ఆక్సిటోసిన్ ప్రతివారి పట్ల స్నేహభావం సెరోటోనీన్ ప్రతిఫలాపేక్ష లేని సేవ ఎండారొన్స్ శారీరక శ్రమ అనే ఈ నాలుగు హ్యాపీ హార్మోన్లు వారికి అందే విధంగా చేసుకోవాలి. ముఖ్యంగా హాస్టల్ లో ఉండి, ఇంటికి దూరంగా ఉండటం వలన,కౌమార దశలో జరిగే హార్మోనులు విడుదల వల్ల కొందరిలో ప్రవర్తన లోపాలు ఉంటాయి, ఉపాధ్యాయులు వాటిని గమనించి తల్లిదండ్రుల ప్రేమను అందిచంగలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ టీం విజయలక్ష్మి, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు విక్టర్ ఇమ్మానియేల్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో ఘనంగా ఎల్లమ్మ జాతర

**ఎల్లమ్మ జాతర కోసం పటిష్ట బందోబస్తు..**

**విశ్వసానికి పరిరక్షణ భక్తుల కోసం నిరంతర నిఘా**

**-భక్తుల సౌలభ్యం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**భక్తులతో కిటికీటలాడిన అడవి ప్రాంతం**





**ఆదోని రూరల్ పల్లె వెలుగు జూలై 15** కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఆదోని డీఎస్పీ హేమలత, పర్యవేక్షణలో వన్ టౌన్ సిఐ శ్రీరామ్, ట్రాఫిక్ సిఐ గంట సుబ్బారావు వారి సిబ్బందితో ఎల్లమ్మ అవ్వ గంప జాతర (మూడవ మంగళవారం) సందరరేగా భక్తుల రద్దీ నేపథ్యంలో విస్త ృతమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరకు ఆదోనితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు ఎల్లమ్మ అవ్వ దర్శనానికి విచ్చేస్తుంటారు. భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకునే విధంగా, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీనివాస భవన్ నుండి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వరకు, దుబ్బ గణపతి, వీరభద్ర స్వామి దేవాలయం, కోట ఆంజనేయస్వామి దేవాలయం, చెరువుకట్ట, రణ మండల వై జంక్షన్, దర్గా ప్రాంతం వరకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనాలను సమర్థంగా నియంత్రించేందుకు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగారు. అదేవిధంగా చైన్‌స్నాచింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్టమైన నిఘా పెట్టారు. ఈ సందరరేగా సబ్‌డివిజన్‌కి చెందిన పోలీస్ అధికారులు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ సిబ్బంది కూడా విధుల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతున్నందున సీసీ కెమెరాలు, మొబైల్ పోలీసులు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బ ృందాలను నియమించినట్లు అధికారులు తెలిపారు. భక్తుల భద్రత కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అధికారులు పేర్కొన్నారు.

# విద్యార్థుల వసతి గృహాల్లో టీబీ స్క్రీనింగ్ పరీక్షలు:

## డాక్టర్ ముఖేష్:

శిరివెళ్ళ: పల్లె వెలుగు–15వ తేదీ మంగళవారం నాడు స్థానిక కస్తూర్బా గాంధీ వసతి గృహమునందు వైద్యాధికారి ముఖేష్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది బాలికలకు టిబి స్క్రీనింగ్ పరీక్షలు మరియు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందరరేగా సి హెచ్ ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి అన్ని ప్రభుత్వాసు పత్రులలో ఉచితంగా టీబీ మందులు చికిత్స అందిస్తున్నామని తెలిపారు. చికిత్స చేయించుకోని ప్రతి ముగ్గురిలో ఒకరికి క్షయ వ్యాధి బలి కొంటుందని తెలిపారు. నూరు రోజుల టీబీ క్యాంపియన్ లో అధిక రిస్క్ ఉన్న వారిని గుర్తించి అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా టిబీ అధికారి సూచనల మేరకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. 2030 సంవత్సరం నాటికి భారతదేశంలో టీబీ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇది గాలి ద్వారా రోగగ్రస్తులు తుమ్మినప్పుడు దగ్గినప్పుడు వ్యాపిస్తుందని, భారతదేశంలో కాలుష్యము ఎక్కువగా ఉండటం వలన వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉందని ముందస్తుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే మరణాలను అరికట్టవచ్చని తెలిపారు. టీబీ వ్యాధిని చికిత్సతో నూరు శాతం నివారించవచ్చని తెలిపారు. టీబీ వ్యాధి లక్షణాలను టీబీ వ్యాధి వ్యాప్తిని మరియు నివారణ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ముందస్తుగా వ్యాధిగ్రస్తులను గుర్తించడం పరీక్షించడం చికిత్స చేయడం వల్ల టీబీ వ్యాధిని నయం చేయవచ్చు అని తెలిపారు.




విద్యార్థులలో టీబీ వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆస్పత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, టీబీ సూపర్వైజర్ శివ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రిటెక్ ఎల్.ఎల్. పి రైతులకు సేంద్రియ జీవన ఎరువుల పై అవగాహన సదస్సు




ఉరవకొండ పల్లె వెలుగు జూలై 15 కరువు సీమ ఉరవకొండలో పచ్చని పైరులను రక్షించడానికి రైతులకు ఆత్మ గౌరవాన్ని మరియు వ్యవసాయ శిక్షణ ఇవ్వడానికి జై కిసాన్ కృషి సహకార్ సంస్థ ఆధ్వర్యంలో ఒకరోజు మెగా వ్యవసాయ శిక్షణకు విచ్చేయుచున్న రైతు సోదరులకు వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి వారు నూతనంగా అగ్రికల్చర్ స్టాల్ ను ఏర్పాటు చేసి వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి ఆర్గానిక్ ప్రోడక్ట్ యోధా ప్రోన్, ఆర్గానిక్ మ్యాన్యుర్, ఆర్గానిక్ సిఎంఎస్ ,మరియు బయో ఫెర్టిలైజర్స్ షీ గోల్డ్ జీవన్ గోల్డ్, డైనమైట్, ఇగ్నిస్ 55 ,రోషిని ,యువరాజ్, తిరంగా, డెల్టా ప్రో, జనని, ధర్మవీర్, త్రిశూల్ , టర్బో, కే జి కే జి ఎఫ్ సిక్స్ ఉజ్వల్ టు,వినూత్న ఆగ్రోటెక్ %ూూా% స్టాల్ ను నిర్వహించడం జరిగింది. వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్ పి రైతులకు సేంద్రియ మరియు జీవన ఎరువులపై అవగాహన కల్పించడం జరిగినది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రామకృష? బాబు మరియు జై కిసాన్ కృషి సహకర్ సంస్థ ఫౌండేషన్ నిర్వహించిన నాగమల్లి ఓబులేసు వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.పి స్టాల్ ను సందర్శించడం జరిగింది. వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.పి డీజీఎం శ్రీనివాస రెడ్డి మరియు ఏ ఎస్ ఎం నాగరాజు కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ రాజారెడ్డి మరియు సిద్ధార్థ మరియు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

# హెచ్ ఎన్ ఎస్ ఎస్ నీటి విడుదలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల (ప్రతినిధి, జూలై 15 (పల్లె వెలుగు) ఈనెల 17వ తేదీ జిల్లాలోని నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తయిన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్న సందరరేగా ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష? చరణ్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హెచ్ ఎం ఎస్ ఎస్ కాలువకు నీటిని విడుదల చేయు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి .రాజకుమారి మాట్లాడుతూ....హెచ్ ఎన్ ఎస్ ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి విడుదల చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. నీటి విడుదల కార్యక్రమానికి సంబంధించి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున సభా వేదిక నందు రైతులకు సీటింగ్, తాగునీటి సదుపాయం తదితర ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. బహిరంగ సభ వద్ద రైతులు ఎటువంటి తోపులాటలు జరగకుండా అవసరమైన ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ... గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారా నీటి విడుదల చేసే కార్యక్రమాలకు సంబంధించి రైతులు నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మత్తులో పడి జీవితాలను చిత్తు చేసుకో వద్దు:

## సీఐ దస్తగిరి బాబు:





శిరివెళ్ళ : పల్లె వెలుగు– విద్యార్థులు మత్తు లో పడి జీవితాలను చిత్తు చేసుకోవద్ద ని సిఐ దస్తగిరి బాబుఅన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట్ల లో స్థానిక ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమా లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందరరేగా సిఐ దస్తగిరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్ళ వద్దని సాలెగూడులా ప్రారంభ మైన దురలవాట్లు ఉక్కు సంకె ళ్లుగా మరి భవిష్యత్తును బలి చేస్తాయని విద్యార్థులకు హిత వు పలికారు. కళాశాల ఈగిల్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ అసిస్టెంట్ రమేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీనే పల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకం పై గ్రామసభ.

## ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోండి

## గ్రామ సర్పంచ్- కైపా రఘునాథరెడ్డి.

శిరివెళ్ళ :- పల్లె వెలుగు మండల పరిధిలోని జీనే పల్లె.గ్రామంలో స్థానిక సచివాలయం నందు ఉపాధిహామీ పథకం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ నాయకులు కైపా రఘునాథ రెడ్డి అన్నారు. జీనేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ లో బంగారు కుటుంబం పథకం పై గ్రామసభనిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామ నాయకులు కైపా రఘు నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడు తూ ఉపాధి హామీ పథకంలో భాగంగా బంగారు కుటుంబం పథకం ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయ తీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మరియు మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఏపీవో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగే ఎటువంటి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో షరీఫా , చీమల రమేష్ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

## జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల

## శ్రీ హిమాన్షు శుక్ల, సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ

విజయవాడ (ప్రతినిధి:: జులై 15 (పల్లె వెలుగు) వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%--%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- %ఓఓఓ.ఓటఎం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు. 8342-00-120-01-03-001-001, ఱణూ జశీఎవ: 2703 0802 003 %ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జుచూ%) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని శ్రీ హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో కోరారు.లి

# దిల్ షుక్ నగర్ లో కాల్పుల కలకలం ,

చందు నాయక్ అనే వ్యక్తి పై కాల్పులు జరిపిన గుర్తు తెలియని వ్యక్తులు.. శాలివాహన నగర్ లోని పార్క్ వద్ద చందు నాయక్ పై కాల్పులుఅక్కడిక్కడే మ ృతి చెందిన చందు నాయక్ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు



# విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

## రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మాచాని సోమనాథ్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 15 ఎమ్మిగనూరు పట్టణంలో 10వ తరగతి చదువుతున్న 2 వేల విద్యార్థులకు మాచాని టెస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి మాచాని సోమనాథ్ ఆధ్వర్యంలో మెటీరియల్ పంపించేశారు ఆయన మాట్లాడుతూ ఈ మెటీరియల్ విద్యార్థులకు ఉపయోగపరంగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మహిళ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# ఏపీలో ఇక పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్..

## ఏపీ ప్రభుత్వం నిర్ణయం

అమరావతి ప్రతినిధి :: జూలై 15 పల్లె వెలుగు ఏపీలో కూటమి ప్రభుత్వం కేవలం పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విజయవాడ పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిన్నటి నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద ఈ పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ విధానం ప్రారంభించారు. ఇక్కడ వచ్చే ఫలితాలను అనుసరించి త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం అమలు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంది.




# వక్ఫ్ బోర్డు బిల్లు వలన పేద ముస్లిం లకు న్యాయం జరుగుతుంది వారి ఆస్తులు అన్యాయక్రాంతం కావు

డోన్ ప్రతినిధి:: జులై 15 (పల్లె వెలుగు) డోన్ పట్టణం లో వక్ోబోర్డు బిల్లు గురించి ప్రజల కు అవగాహన కల్పిస్తూ అందులోని అపోహలు తావు లేకుండా బోర్డు ఏర్పాటు వలన వారి ఆస్తులు అన్యాక్రాంతము కాకుండా పేద ముస్లిం సోదరులకు ఎలా ఉపయోగ పడుతుంది అనే విషయం స్పష్టంగా అర్థం అవుతుంది అని కర పత్రం చదివితే అర్థం అవుతుంది అని బీజేపీ నాయకులు అన్నారు, డోన్ పట్టణం లోని కొత్తపేట లో కాలనీవాసులకు కరపత్రలు పంచుతూ వివరించారు ఈ కార్యక్రమం లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, ఆర్మీ రామయ్య, రామచంద్ర నాయుడు, హెచ్ కె. హరినాయుడు, ఓబీసీ నాయకులు అవుకు వెంకటేశ్వర్లు, కె. నాగార్జున, కోడి అశోక్ కుమార్, ముదిరాజ్ లక్ష్మణ్ మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పల్లె వెలుగు

బుధవారం 16-07-2025

# దందాలు చేసి ధర్నాలు చేయడానికి సిగ్గుండాలే..

**అక్రమ ఇసుక రవాణాకు కేరఫ్ అడ్రస్ గండ్ర వెంకటరమణారెడ్డి**

**ఉనికి కోసం ఉనకదంపుడు వేషాలు వేస్తే సాగవు**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి అధ్యక్షులు**

**ఇసుక క్వారీలు నడిపించి అమాయక ప్రజల ప్రాణాలు తీసిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి**

**పోరాటం చేసి ఈ ప్రాంతంలో ఇసుక క్వారీలు లేకుండా తరిమి కొట్టిన చరిత్ర ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**



**భూపాలపల్లి జూలై 15 పల్లె వెలుగు ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు ప్రజల ప్రాణాలను తీస్తూ, ప్రకృతి వనరులను దోచుకుంటు అక్రమ దందాలు చేసి, నియోజకవర్గం నిరుపేదల ఇంటి నిర్మాణం కోసం ప్రజా ప్రభుత్వం తక్కువ ధరకు ఇసుకనందిస్తుంటే ఓర్వలేక అక్రమ ఇసుక రవాణా ఆపాలంటు ధర్నాలు చేయడానికి బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కి దందాలో భాగస్వామ్యులైన బిఆర్ఎస్ నాయకులకు కొంచెం అయినా సిగ్గు ఉండాలే అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి టేకుమట్ల మండలంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని నిరసన కార్యక్రమం చేయడాన్ని, టేకుమట్ల మండల కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు సతీష్ గౌడ్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ..గండ్ర వెంకట రమణారెడ్డి గతం మర్చిపోయారని 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టార్జితం తో గెలిచి అధికార బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయి విచ్చలవిడిగా ఇసుక క్వారీలను నడిపి రోజు వందలాది లారీ లో అక్రమంగా ఇసుక తరలించి, ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగండి పోవడానికి ప్రధాన కారణం గండ్ర వెంకట రమణారెడ్డి నే అన్నారు. నియోజకవర్గంలో ఇసుక మాఫియాకి కేరాఫ్ అడ్రస్ గా వెంకటరమణారెడ్డి చెరగని ముద్ర వేసుకున్నాడన్నారు. ఆ నాడు ప్రతిపక్ష నాయకుడైన గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి ఇసుక క్వారీలకు వ్యతిరేకంగా టేకుమట్ల మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇసుక క్వారీలు మూతపడే వరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని కొనసాగించి, ఈ ప్రాంత రైతుల భవిష్యత్తు అంధకారం కావద్దని ఎన్నో నిరసన కార్యక్రమాల ద్వారా విచ్చలవిడిగా నడుస్తున్న ఇసుక క్వారీలను మూయించడంతోపాటు, దళారులను ఈ ప్రాంతం నుంచి తరిమి కొట్టడం జరిగిందని సతీష్ గౌడ్ గుర్తు చేశారు. కానీ ఇసుక క్వారీ యజమానులు దగ్గర కమీషన్లకు కకృతి పడ్డ మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి మన ప్రాంతాన్ని పణంగా పెట్టి వేలాది లారీల లో మన సంపదను అక్రమార్కులకు దోచిపెట్టాడని విమర్శించారు.నేడు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చౌక ధరలో ఇసుక దొరకాలని ఫ్రీ టోకెన్ల ద్వారా ప్రతి మండలానికి ఒక రేటు ఫిక్స్ చేసి అధిక ధరలకు ఎవరైనా ఇసుక అమ్మితే కంప్లైంట్ చేయండి అని బహిరంగంగా చెప్పి, లబ్ధిదారులకు తక్కువ ధరకు అందాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే చేస్తుంటే, ఓటమితో ఉనికి కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి, నెలకోసారి రెండు నెలలకోసారి వస్తు తన ఉనికి చాటుకోవడానికి ఉనక దంపుడు వేషాలు వేస్తే ఇక్కడ సాగవని హెచ్చరించారు. ఉద్యమకారులను అణగదొక్కిన నీవు ఉద్యమకారులున్నన్ని రోజులు ఓటమి పాలు కాక తప్పదని, ముందుగా పార్టీలోని వర్గపోరును సరి చేసుకోవాలని హితువు పలికారు.జిల్లా కాంగ్రెస్ నాయకుడు కత్తి సంపత్ గౌడ్,మాట్లాడుతూ..బీసీ నాయకుడైన అసలైన ఉద్యమకారున్ని అణచివేసే కుట్రలో భాగంగా బిఆర్ఎస్ పార్టీని రెండు వర్గాలుగా విడదీసి ఒక వర్గాన్ని పోషిస్తూ ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టిన ఘనత రమణారెడ్డి దే అని అన్నారు.ఉద్యమ కారులను అణచివేయాలని చూసి తన పతనాన్ని తానే తెచ్చుకున్నాడని, ఉద్యమకారుల ఉసురుతాకి జీవితంలో తాను గెలిచేదే లేదన్నారు. ఈ రోజు నీతులు పలుకుతూ అక్రమ కేసులు అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు పెడుతున్నారని ఆవాకులు చెవకులు పేలుతున్న గండ్ర వెంకట రమణారెడ్డి ఖబర్దార్, అక్రమ కేసులకు అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్ గండ్ర వెంకటరమణారెడ్డి అని ఈ ప్రాంత ప్రజలు మర్చిపోలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం,ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య.మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్.మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.మండల నాయకులు.కోయల చిరంజీవి.పోల్ దాసరి రాజేశం.వంగ నరేష్.వంగ కుమారస్వామి.ఎండి ఖాదర్.కొరే చెందు.నాన వేణి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదెలు.గొల్లపల్లి వెంకటేశ్వర్లు.గజ్జి రమేష్.గోనే శీను. బొమ్మ ప్రకాష్.నాయకులు కాసాని రాజు కుమార్.పైడిపెల్లి కిరణ్.తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు బ్రహ్మానంద చారి.



**బనగానపల్లె ప్రతినిధి:: జులై 15 (పల్లె వెలుగు)** బనగానపల్లె మండలం బీరవలి ప్రాథమిక పాఠశాల యందు శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చెట్లు మరియు రాత పుస్తకాలు పెన్నుల పంపిణీ చెట్ల యొక్క విశిష్టతపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఈ సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్ల అని ఆరోగ్య ప్రదాత అయిన చెట్లను అభివృద్ధి చెందిన అమెరికా దేశంలో 60 శాతం చెట్లను పెంచుతున్నారని కానీ భారతదేశంలో 23% ఉండడం బాధాకరమని మానవ మునగడకు అత్యంత అవసరమైన చెట్లను గురించి ప్రతి విద్యావంతుడు తన కుటుంబ సభ్యులకే కాక పదిమందికి తెలిపి 10 మొక్కలు నాటి సంరక్షించాలని బ్రహ్మానంద చారి కోరారు పాఠశాల హెచ్ఎం ఆరు హుస్సేన్ భాష మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు చెట్ల యొక్క విశిష్టత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దిలేటి రెడ్డి శ్రీరాములు సుబ్బచంద్రుడు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు రాత పుస్తకాలు చెట్ల మొక్కలు పంపిణీ చేశారు.



## వర్షాలు సమృద్ధిగాకురవాలని రామాలయంలో వరుణ దేవుని పూజా

**గణపురం రైతులు గ్రామోత్సవంగా కప్పతల్లి ఆట**





**భూపాలపల్లి జూలై 15 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఉదయం 6:00 గంటలకు వర్షాలు సమృద్ధిగా పడాలని వరుణ దేవునిపూజాకార్యక్రమం నిర్వహించారు.అనంతరం వర్షాలు బాగా కురవాలని సమృద్ధిగా పంటలు పండాలని గణపురం గ్రామ రైతులు కప్పతల్లి ఆటను యువకులతో కలిసి గణపురం పురవీధులలో శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామిని డప్పు సప్పులతో, బింద నిండా నీరుతో వరుణదేవుని పూజిస్తూ వర్షాలు బాగా కురవాలని గణపురం పెద్దలు కప్పతల్లి ఆటను గ్రామోత్సవంగా గణపురం పురవీధులలో ఊరేగింపుగా మొదట గ్రామ దేవతలు భూలక్ష్మి అమ్మవారికి అభిషేకంనిర్వహించి,తదుపరి పోచమ్మతల్లికిఅభిషేకం నిర్వహించికప్పతల్లిఆటగణపస ముద్రంచెరువుకట్టపైగలదక్షిణముఖఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగించి మరల రామాలయంవరకుకప్పతల్లి ఆటను కొనసాగించారు.ఈపూజాకార్యక్రమంలో శ్రీరామ భక్తులు, ప్రజలు, రైతులు, మహిళలు సంతోషంగా పాల్గొని వర్షాలు సమృద్ధిగా పడిపంటదిగుబడిసమృద్ధిగా ఉండాలని వరుణ దేవునికి పూజలు నిర్వహించారు.

## ఉచిత చేప పిల్లలు వద్దు -నగదు ముద్దు

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్**



**భూపాలపల్లి జూలై 15 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రతి సంవత్సరం ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ కాంట్రాక్టర్ల ద్వారా అందిస్తున్న సంగతి తెలిసిందే.ప్రభుత్వం మత్స్యకారులకు లబ్దిచేకూరె విధానంలో ఒక గొప్ప ప్రతిష్టత్మక నిర?యం తీసుకోని ఉచిత చేప పిల్లల పథకం ముందుకు పోతుంటే. దానిని కొందరు కాంట్రాకర్లు నాసి రకం నాణ్యతలో నిబంధనలు పాటించకుండా చేప పిల్లల సరఫరా చేస్తున్నారు. ఈ విషయంపై గత సంవత్సరం అసెంబ్లీ వేదికగా చాలా విమర్శలు వచ్చాయి.అందుకని ఈ సారి ప్రభుత్వం మా మత్స్యకారుల పట్ల చొరవ చూపి ఉచిత చేప పిల్లల బదులు నేరుగా మా సహకార సంఘాలకు నగదు బదిలీ చేస్తే మంచి నాణ్యతతో కూడిన చేప పిల్లలను తెచ్చి పోసుకుంటామని ఆకుల సుభాష్ ముదిరాజ్.మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని మరియు ప్రభుత్వం ను కోరారు.


## కేంద్ర ప్రభుత్వం పథకాలపై అవగాహన



**ఆమనగల్ జూలై 15 (పల్లెవెలుగుదినపత్రిక):** గడిచిన 11 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు బడుగు బలహీన వర్గాల వారికి మేలు చేశాయని కల్వకుర్తి అసెంబ్లీ గిరిజన మోర్చా నాయకుడు నరేందర్ రాథోడ్,ఆమనగల్ మున్సిపాలిటీ మూడవ వార్డు నుచ్చుగుట్ట తండా,సాకిబండతాండ భూత్ అధ్యక్షుడు బాలు నాయక్,శక్తి కేంద్ర ఇన్చార్జ్ చెక్కల లక్ష్మణ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో నుచ్చుగుట్ట, సాకిబండ తాండలో కేంద్ర ప్రభుత్వం పథకాలపై అవగాహన ప్రజల్లోకి తీసుకుపోవడానికి అమంగల్ మున్సిపాలిటీ మూడవ వార్డు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెక్కల లక్ష్మణ్ వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉజ్వల గ్యాస్ ఉచిత రేషన్ బియ్యం గ్రామాలలో స్మశానవాటికలు రోడ్ల ఇరు ప్రక్కన చెట్లు రైతులకు రైతుబంధు యూరియా పై ధర తగ్గింపు చిన్న సన్న కారు వ్యాపారాలకు ముద్ర లోన్లు ప్రధానమంత్రి బీమా యోజన పథకం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా నిరుపేదలకు చేర నవ భారతాన్ని సహకారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలు,పీఎం ఆవాస్ యోజన,ఆయుష్మాన్ భారత్ స్వచ్ భారత్,మిషన్ ఇంద్రధనుష్,పీఎం ముద్ర యోజన ఇంకా అనేక పథకాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు అన్నారు జరగబోయే ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు చేసిన సేవలను వెచ్చించిన పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి గ్రామలలో పార్టీ నాయకులు కార్యకర్తలు సక్రు నాయక్, నరేష్, నరేందర్, సందీప్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారి సహకారంతో సిఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత

**తాళ్ల రవీందర్ ఏఎంసి డైరెక్టర్**



**కల్వకుర్తి (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని సంకటోనిపల్లి గ్రామానికి చెందిన బంగరిగళ్ల రాములు గత సంవత్సరం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు హాస్పిటల్ కర్చుల నిమిత్తం కల్వకుర్తి శాసన సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారం తో నుండి రాములుకి రూ ?లి60.000 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది దానికి సంబంధించిన చెక్కు ను రాములుకు అందచేయడం జరిగింది ..బంగరీగల్ల సుధీర్ కూడా వెంట ఉన్నారు..

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి

**సతీమణి గొల్ల ఆనందమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠరాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ,,,,,,**






**నందవరం పల్లె వెలుగు జూలై 15** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి సతీమణి గొల్ల ఆనందమ్మ అనారోగ్యంతో కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం తుది శ్వాస విడిచారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ,రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ .ఈ విషయాన్ని తెలుసుకొని ఆమె స్వగ్రామమైన ముగితి గ్రామంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వీరుపాక్షి రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి ,శివప్ప గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ , శ్రీనివాస్ రెడ్డి ,భార్గవ్ , పాత్రికేయులు ,జిల్లా,నియోజకవర్గ, పట్టణ,మండల,గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కంది జొన్న మినీ కిడ్స్ పంపిణీ

**మండల అధ్యక్షులు కాసిం వలి**

**నందవరం పల్లె వెలుగు జూలై 15** ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం లో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు కంది జొన్న మినీ కిట్స్ పంపిణీ చేశారుటీడీపీ మండల అధ్యక్షులు ఖాసిం వలి , మాట్లాడుతూ చిరు ధాన్యాలు కు మంచి పోషక విలువలు ఉండటం వలన ప్రజలు చిరు ధాన్యాలు పై ఎక్కువ మొగ్గు చూపుతున్నారు, రైతులు ప్రత్తి, మిరప పంటలతో పాటు చిరు ధాన్యాలను కూడా పండించాలని తెలియజేశారు. నందవరం గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి ఎస్ సరిత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రస్తుతం ఉన్న ప్రత్తి పంటను సందర్శించి అందులో గులాబీ రంగు పురుగు ఉధృతిని గమనించి దాని నివారణకు పెరామన్ ట్రాప్స్ (లింగాకర్షణ) బుట్టలు ఎకరాకు 4 నుండి 6 ఉంచి పురుగు ఉధృతిని గమనించవలెను మరియు వేప నూనె ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేయాలి రెండవ దశలో ప్రోఫినోపాస్ 400 %ఎశ్రీ%/ఎకరా మరియు పేను బంక నివారణకు ఇమీడా క్లోప్రేడ్ 80 %ఎశ్రీ%/ఎకరా, తయామీతాక్సిన్ 40 గ్రాములు/ఎకర, తెల్ల దోమ నివారణకు అసిటామాప్రైడ్ 100 గ్రాములు/ఎకర, డైఫెన్ త్రియాన్ 250 %ఎశ్రీ%/ఎకరాకు పిచికారి చేసి ప్రత్తి పంటలో పురుగుద ృతిని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ సరిత నందవరం టీడీపీ మండల అధ్యక్షులు కాసిం వలి, పిఎసిఎస్ చైర్మన్ గోపాల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుధీర్, జనసేన పార్టీ అధ్యక్షులు ఎల్లప్ప, గ్రామ కమిటీ అధ్యక్షులు డబ్బా ఈరన్న, సామేలు, భీమ శేఖర్ గ్రామ వ్యవసాయ సిబ్బంది ఖాజా, మనోహర్, మమత, పార్వతి, రామలక్ష్మి, శ్రీనివాసులు గ్రామ రైతులు పాల్గొన్నారు



# ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ వికటించిందని బంధువుల ఆందోళన

## ములుగు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
## ఆస్పత్రి వారు మోసం చేశారని ధర్నా

**ములుగు జూలై 15 పల్లె వెలుగు ప్రతినిధి**: ములుగులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో తన భార్యకు గరసేంచి ఆపరేషన్ చేయిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆపరేషన్ వికటించి ప్రాణాపాయ స్థితికి చేరుకుందని ఆరోపిస్తూ జాతీయ రహదారిపై బాధితురాలి కుటుంబ సభ్యులు ధర్నా చేశారు. ములుగు పోలీసులు విషయం తెలుసుకొని వారితోమాట్లాడి ఆందోళన విరమింప చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో వైద్యుడు, ఆస్పత్రిపై ఫిర్యాదు చేశారు. బాధితురాలి భర్త కేలోతు సుమన్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి.. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన కేలోతు సంధ్యారాణికి ఆరోగ్య సమస్యలు ఉండటంతో ములుగులోని ఏరియా ఆస్పత్రి పక్కన ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లారు. వైద్యుడు పరీక్షించి సంధ్యారాణికి గరసేంచి సమస్య ఉందని, ఆపరేషన్ చేయాలని, లేనట్లయితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవు తాయని తెలిపారు. దీంతో మార్చి 12న ములుగులోని ఆస్పత్రిలో బాధితురాలిని జాయిన్ చేశారు. 13న వైద్యుడు గరసేంచి ఆపరేషన్ చేయగా వికటించి మూత్రం లీకేజీ అవతుండటంతో కుటుంబ సభ్యులు వైద్యుడిని నిలదీశారు. అయితే తన ఆస్పత్రిలో సరైన సదుపాయాలు లేవని, హన్మకొండలోని కళ్యాణి ఆస్పత్రికి రావాలని తెలిపారు. వెంటనే అక్కడికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించిన అనంతరం ములుగులో వైద్యుడి నిర్లక్ష్యం వల్లే ఆపరేషన్ ఫెయిల్ అయ్యిందని తేలింది. ఈ విషయాన్ని సదరు వైద్యుడే తన నిర్లక్ష్యం వల్లే ఆపరేషన్ సక్సెస్ కాలేదని, గొడవ చేయొద్దని బాధితురాలితోపాటు తన భర్తను ప్రాధేయపడ్డాడు. అందుకు అంగీకరించిన తక్షణ చికిత్స చేయించుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే కొద్దిరోజులకే బాధితురాలు సంధ్యారాణి ఆరోగ్యం బాగాలేకపోవడంతో వరంగల్ ఎంజీఎం, ఇతర ప్రైవేటు ఆస్పత్రుల్లో చూపించగా పలు స్కాన్ లు చేయించ డంతో గరసేంచికి ఉన్న ట్యూబులు తీయడంతోనే మూత్ర నాళం ఇనాెక్షన్ అయ్యిందని తేలింది. దీన వలన మూత్రనాళం మూసుకుపోయి కిడ్నీ సైతం ఇనాెక్కు గురైందని తెలిపారు. ఈ విషయాన్ని ములుగు లోని ప్రైవేటు ఆస్పత్రి వైద్యునికి తెలియజేయగా ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించు కోండని, చికిత్సకు అయ్యే ఖర్చు భరిస్తానని చెప్పి డబ్బులు అడుగగా ఇవ్వనని తేల్చిచెప్పినట్లు బాధితులు ఆరోపించారు. దీంతో మంగళవారం ములుగులో ఆందోళన చేశామన్నారు. ఈ విషయంపై వైద్య, పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితురాలి భర్త సుమణ్ ఫిర్యాదులో కోరారు.




# ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు..
# జీవితం కి ఆధారమైన భీమా

### భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ నల్లపురి హరికృష్ణ



**భూపాలపల్లి జూలై 15 పల్లె వెలుగు:** ప్రతి ఒక్కరికి కనీసం అవసరాలు అయినా కూడు గూడు గుడ్డతో పాటు జీవిత భీమా కూడా తప్పని సరి అని ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ ఎన్ హరికృష? తెలిపారు. ఇటీవల ఆకస్మాత్తుగా కాటారం మండల కేంద్రంకి చెందిన ఎస్ కే సబ్దార్ అనే వ్యక్తి గుండెపోటు తో మృతి చెందడం జరిగింది. సబ్దార్ రూ. 50 వేల ప్రీమియం తో ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు లో స్మార్ట్ స్కాలర్ పాలసీ తీసుకున్నారన్నారు. సబ్దార్ ఆకస్మికంగా మృతి చెందడంతో నామిని భార్య సోని కి 5 లక్షల రూపాయల జీవిత భీమా మొత్తాన్ని అందచేశారు. అంతే కాకుండా పాలసీ కొనసాగుతుందని సబ్దార్ చెల్లించవలసిన మిగిలిన వాయిదాలు కూడా తమ కంపెనీ చెల్లించి మెచ్యూరిటీ మొత్తం చివరికి ఇవ్వడం జరుగుతుందని మేనేజర్ హరికృష? తెలిపారు. ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు లో చిల్డ్రన్ పాలసీ లతో పాటు ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్, పెన్షన్, టర్మ్ ప్లాన్స్, ట్రెడిషనల్ ప్లాన్స్ కూడా అందు బాటులో ఉన్నాయని దీనిని ప్రతి ఒక్కరు తమ అవసరాలకు మేరకు జీవిత భీమా పాలసీ లను ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్సు ద్వారా పొందవలసిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా లైఫ్ మిత్ర గురువారెడ్డి మాట్లాడుతూ సబ్దార్ తనకేంతో ఆప్తుడు అని వారి మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని వారి కుటుం బానికి భీమా సౌకర్యంతో ఆర్థిక భద్రత కల్పించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ మేనేజర్స్ మాసు రమేష్, డోలి రామక్రిష?, మల్లారపు మొండయ్య, కస్తూరి సాయికృష?, బ్రాంచ్ లైఫ్ మిత్రలు గురువారెడ్డి, దేశిని శంకర్, బొడ్డు రాజబాబు, సుంకరి కుమార్, పబ్బ నాగరాజు, గోక విష? వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కల్వకుర్తి జులై 15 (పల్లెవెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తాండ్ర గ్రామంలో శ్రీ ఆంజనేయ దేవాలయం నుండి నుండి శివాలయం వరకు సిసి రోడ్డు భూమి పూజకు పెద్దలు కె .సుధాకర్ రెడ్డి గారు ప్రారంబించారు . ఈ రోడ్డును ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారంతో గోలి సురెందర్ రెడ్డి మంజూరు చేయించారు. రోడ్డును మంజూరు చేయించినందుకు సురేందర్ రెడ్డి గారిని గ్రామ ప్రజలు అభినందించారు . ఈ కార్యక్రంలో పెద్దలు జగన్మోహన్ రెడ్డి గారు , శ్రీనివాస్ శర్మ, సుదర్శన్ రెడ్డి , గ్రామ కార్యదర్శి శాయిలీల , జయసింహ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , లింగయ్య , హనుమంత్ , కిష్టయ్య , ఆంజనేయులు , ప్రసాద్ ,రమేష్ , రవి , కిషన్ తదితరులు పాల్గొన్నారు .

# బధిర విద్యార్థులకు అండగా ఉంటాం..



బధిర విద్యార్థులకు అండగా ఉంటూ వారికి వృత్తి నైపుణ్యంలో శిక్షణ అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నగరంలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ బధిర విద్యార్థులకు కుట్టు మిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రస్తుతం ముగ్గురు వొకేషనల్ టీచర్లను కేటాయించామన్నారు. విద్యార్థులకు ముందుగా పిల్లో కవర్స్, బ్యాగ్స్ వంటి సులువైన వస్తువులను కుట్టించడం నేర్పించాలన్నారు. బధిర విద్యార్థులతో సంభాషించే విధంగా 100 మందికి సైన్ లాంగ్వేజీలో శిక్షణ ఇస్తామన్నారు. టీచర్లు, ఇన్స్ట్రక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి ఈ లాంగ్వేజీపై తొలుత శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను సందర్శించి వారి నోట్ పుస్తకాలను, చేతి రాతను పరిశీలించారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణలో మంచి పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇక్కడి సైన్స్ ప్రయోగశాలను ఆధునికంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వొకేషనల్ కోర్సుల కోసం అవసరమైన వస్తువులు సమకూరుస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు. చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను, ఉత్పత్తి దశలను జీవశాస్త్రం చదివే విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మానేరు జలాశయం సమీపంలో నిర్వహిస్తున్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. తల్లి చేపల నుంచి పిల్లల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల సభ్యులు ఎవరైనా పీఎంఎంఎస్‌ఎస్‌వై పథకం ద్వారా చేపల చెరువులు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. మత్స్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరాన్ని శిక్షణకు అనుకూలంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష



**భూపాలపల్లి జూలై 15 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి మండలం కమలాపురం గ్రామ శివారులో 2020 మార్చి 2న చోటు చేసుకున్న హత్య కేసులో నిందితుడైన మాచెర్ల రవికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి చి. రమేష్ బాబు మంగళవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాల ప్రకారం%ాా% కమలాపురం గ్రామానికి చెందిన రేగల్ల తిరుపతి తన స్నేహితులతో కల్లు తాగుతుండగా, గతంలో ఉపాధి హామీ పనుల పేరుతో డబ్బులు తీసుకొని చెల్లించని విషయాన్ని తీర్పుగా నిలదీసినందుకు గ్రామస్తుడు మాచెర్ల రవి మనసులో పెట్టుకొని, తిరుపతిపై కత్తితో దాడి చేసి అక్కడికక్కడే హత్య చేశాడు. ఈ ఘటనపై మృతుడి భార్య రేగల్ల కోమల భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్‌ఎచ్‌ఓ వాసుదేవరావు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసును పకడ్బందీగా దర్యాప్తు చేసి, సమగ్ర ఆధారాలతో చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కోర్టులో లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కానిస్టేబుల్ కళ్యాణి సాక్షులను సమయానికి హాజరు పరచగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించారు. అందులోనూ నిందితుడిపై నేరం రుజువవడంతో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో న్యాయం జరగేలా కృషి చేసిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, ప్రస్తుత ఎస్‌ఎచ్‌ఓ నరేష్ కుమార్, అప్పటి దర్యాప్తు అధికారి వాసుదేవరావు, కోర్టు లైజన్ అధికారులు, కానిస్టేబుల్ కళ్యాణిని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలి

### కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేయాలి
### ఎం ఆర్ పి ఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి తడుగుల విజయ్,
### ఎం ఎస్ ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ




**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 15::** కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు 6వేలు, వృద్దులు, వితంతువులు 4 వేలు పెన్షన్ ఇవ్వాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా ఇన్చార్జి తడుగుల విజయ్, ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో మంగళవారం వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కోడారి సాంబయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ్ మాదిగ, మడి పెల్లి శ్యామ్ బాబు మాదిగ మాట్లాడారు. వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల విషయంలో ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, ఎన్నికల ముందు వికలాంగులకు పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని పట్టించుకోవడం లేదన్నారు. వికలాంగులను, ఆసరా పెన్షన్ దారులను ఏకం చేసి ఆగస్టు 13న ఎల్బి స్టేడియంలో లక్షలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కన్నాయి గూడెం మండల ఇన్చార్జి నెమలి నర్సయ్య మాదిగ, వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా కార్యదర్శి బొచ్చు శ్రీనివాస్, యాంపాటి శ్రీనివాస్ రెడ్డి, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు శంఖేజి సుజాత, అల్లపి రవి, చిగురు దేవేందర్, లక్ష్మి, పొన్నాల కౌసల్య, వెంకటేష్ మాదిగ, సమావేశంలో వికలాంగులకు మద్దతుగా నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు పాల్గొన్నారు.




# ఇక ధాన్యం ఆరబెట్టే శ్రమలేదు

చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టేందుకు గాను అఉనాతన యంత్రం (ప్యాడీ డయ్యర్)ను ప్రభుత్వం సమకూర్చింది. దీంతో రైతులకు జరిగే అనవసర వ్యయం తగ్గిపోతుండడంతో హర్షం వ్యక్తమవుతోంది. వ్యవసాయ మార్కెట్ నిధుల నుంచి రూ.14.40 లక్షలను కేటాయించి, ఈ యంత్రాన్ని కొనుగోలు చేశారు. ప్రస్తుతం మార్కెట్‌యార్డులో భద్రపరిచారు. ధాన్యంతో ట్రయల్ రన కూడా చేశారు. ప్యాడీ డయ్యర్ రైతుల ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ఎంతగానో ఉపయోగపడనుంది. ధాన్యాన్ని ఆరబెట్టడం, రాశులు చేయడం వంటి బాధలు ఇక నుంచి రైతులకు తప్పనున్నాయి. వ్యవసాయ పొలాల వద్ద కల్లాలు లేని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్యాడీ డయ్యర్ ప్రాముఖ్యతను సంతరించుకుంది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టి రాశులు పోసుకునేందుకు గాను రైతులకు అధిక వ్యయం అవుతోంది. ఇక నుంచి ఇలాంటి ఖర్చులు, రైతుల శ్రమ తొలగిపోనున్నాయి. వానా కాలం సీజన లో ఈ యంత్రం 24 గంటలు పని చేయవలసి ఉంటుంది. ఇప్పటికే మా ర్కెట్ యార్డులో ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉంది. ప్యాడీ డయ్యర్, ప్యాడీ క్లీనర్ లతో రైతులకు ఎంతో ఉపయోగం జరగనుంది. ఈ ప్యాడీ డయ్యర్‌ను మార్కెట్ యార్డుకు కేటాయించేందుకు అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

**పనిచేసే విధానం..** ప్యాడీ డయ్యర్‌లో ఒక దపాలో 60 బస్తాల(24 క్వింటాళ్లు) వరి ధాన్యాన్ని ఒక గంటన్నర (90 నిమిషాలు) లో ఆరబెట్టవచ్చు. 45నిమిషాల వ్యవధిలో యంత్రంలో ధాన్యం నింపడం, 25 నిమిషాల్లో ధాన్యా న్ని డ్రై చేయడం, 20 నిమిషాల పాటు ధాన్యాన్ని కూల్ చేయడం వంటి చర్యలు కొనసాగుతాయి. ట్రాక్టర్ సాయంతో ఈ యంత్రం పనిచేస్తుంది. అందులో ధాన్యాన్ని డ్రై చేసేందుకు మాత్రం ప్రత్యేకంగా పని చేసే హీటర్‌కు డీజిల్‌ను ఉపయోగించవలసి ఉంటుంది. ట్రాక్టర్‌తో పాటు డ్రై హీటర్‌కు అవసరమైన డీజిల్‌ను రైతు సమకూర్చు కోవలసి ఉంటుంది.

**ప్యాడీ డయ్యర్‌ను సద్వినియోగం చేసుకోవాలి** రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టు కునేందుకు గాను ప్యాడీ డయ్యర్ ఎంత గానో ఉపయోగపడుతుందని ఏఎంసీ సెక్రటరీ రవీందర్ రెడ్డి తెలిపారు. వానా కాలం సీజన నుంచి ప్యాడీ డయ్యర్ వినియోగంలోకి వస్తుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోని ఖర్చులను తగ్గించుకోవాలని ఆయన కోరారు.

**–రవీందర్‌రెడ్డి, ఏఎంసీ సెక్రటరీ**

**ప్యాడీ డయ్యర్‌ను సద్వినియోగం చేసుకోవాలి** రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టు కునేందుకు గాను ప్యాడీ డయ్యర్ ఎంత గానో ఉపయోగపడుతుందని ఏఎంసీ సెక్రటరీ రవీందర్ రెడ్డి తెలిపారు. వానా కాలం సీజన నుంచి ప్యాడీ డయ్యర్ వినియోగంలోకి వస్తుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోని ఖర్చులను తగ్గించుకోవాలని ఆయన కోరారు.



# క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ




**నాగర్ కర్నూల్ జులై 15( పల్లెవెలుగు దినపత్రిక):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియా శిలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేసిన కల్వకుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తోట సాయి కుమార్ ముదిరాజు,రవి యాదవ్, మార్చాల సాయి కుమార్ గారు .. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ముఖ్య నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు..

# భూభారతి చట్ట రూపకర్తకు ఘన సన్మానం



**ములుగు జూలై 15 పల్లె వెలుగు ప్రతినిధి**: తెలంగాణ భూసంస్కరణ చరిత్రలో సువరా?క్షరాలతో నిలిచిన భూభారతి చట్ట రూపకర్త, న్యాయ నిపుణుడు భూమి సునీల్ రెడ్డిని హైదరాబాద్ తార్నాకలోని ఆయన స్వగృహంలో మంగళవారం వెంకటాపురం వాస్తవ్యులు, న్యాయవాది మరియు జర్నలిస్టు వాసం నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందఠరేగా ఆయన మిత్రుడు, న్యాయవాది వాసం ఆనంద్ కూడా పాల్గొన్నారు. భూమి అనే ఇంటి పేరును తన అస్తిత్వంగా మార్చుకొని, భూభారతి చట్ట రూపకర్తగా రాష్ట్రానికి విలక్షణ సేవలు అందించిన భూమి సునీల్ రెడ్డి తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వారు అభినందించారు. న్యాయవేత్తగా ఆయన చేసిన కృషి యువ న్యాయవాదులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు.

# నేడు ఇందిరా మహిళా శక్తి సంబరాలు

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం ఉదయం 10 గంటలకు జరగనున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. ఇక్కడ జరగనున్న సభకు పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన మహిళలు హాజరు కానున్నారని అధికారులు తెలిపారు. వడ్డీ లేని రుణాల కింద జిల్లాలోని 8,993 స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వం 9 కోట్ల 55 లక్షల రూపాయలు విడుదల చేసింది. వీటిని మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నిర్వహించే సభలో కొన్ని మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేయనున్నారు. మహిళా బీమా పథకం కింద కొందరికి చెక్కులు అందజేయనున్నారు

# అన్ని విభాగాల్లో సౌకర్యాలు కల్పించాలి

కరీంనగర్ నగరపాలక సంస్థ అన్ని విభాగాల్లో వసతులు, సౌకర్యాలు కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాయలంలోని పలు విభాగాలతోపాటు కార్యాలయ ఆవరణను అధికారులతో కలిసి ఆయన మంగళశారం పరిశీలించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాలతోపాటు ఎస్టాబ్లిస్‌మెంట్, అకౌంట్స్, పౌర సేవా కేంద్రం, బర్త్, డెత్, రికార్డు విభాగాలు, ఆవరణలో ఉన్న పఠనాలయంతోపాటు కార్యాలయ ఆవరణను తనిఖీ చేశారు.

# పెన్షనర్లకు న్యాయం చేయాలి

ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన పెన్షనర్ల%--%వర్గీకరణ చట్టం వల్ల పెన్షనర్లు ఆందోళన చెందుతున్నారు. పెన్షనుదారులను విధులు ముగిసిన సంవత్సరం, పదవీ విరమణ తేదీ, లేదా నియమాల ఆధారంగా వేర్వేరు వర్గాల్లో ఉంచటం వల్ల ఒకే విధిగా సేవ చేసినవారు వేర్వేరు లాభాలు పొందే అవకాశం ఉంది. సీనియర్ పెన్షనర్లకు తక్కువ, జూనియర్ పెన్షనర్లు ఎక్కువ పెన్షన్ పొందే పరిస్థితులు ఏర్పడతాయి. సమాన విధులు నిర్వహించిన వారికి సమాన పెన్షన్ రావాలని సుప్రీంకోర్టు పలుమార్లు తీర్పులు ఇచ్చినా, ఈ చట్టం ఆ ఆదేశాలను బైపాస్ చేసేలా తయారైందని పెన్షన్‌దారులు అభిప్రాయపడుతున్నారు. 1979లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ పాలసీని అమలు చేసింది. దీని ప్రకారం, 1979 మే 31 తర్వాత పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కొత్త పెన్షన్ లబ్ధిని వర్తింపజేస్తామని తెలిపింది. అంతకుముందు పదవీ విరమణ పొందిన వారికి ఈ పెన్షన్ సౌకర్యాలు వర్తించవని నిర?యించింది. దీనిని వ్యతిరేకిస్తూ డి.ఎస్. నకారా అనే పెన్షన్‌దారు, మరికొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో "పెన్షన్ అనేది సౌకర్యం కాదు, అది ఒక హక్కు. ఉద్యోగ సమయంలో చెల్లించిన సేవలకు ప్రతిఫలంగా ఇచ్చే సామాజిక భద్రత, విభజన అసమంజసం... పెన్షన్ విధానంలో మార్పులు, పెంపులు అన్నీ అంతకుముందు పదవీ విరమణ పొందినవారికీ వర్తించాలి." అని సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. పెన్షనుదారుల హక్కులకు, భద్రతకు ముప్పు తలపెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన 'పెన్షనర్ల వర్గీకరణ చట్టం'పై రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్‌దారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం అమలుతో వేతన సవరణ, అరియర్స్, కరువుభత్యాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో పెన్షన్‌దారులకు అన్యాయాలు జరుగుతున్నాయని పెన్షన్‌దారుల సంఘం పేర్కొంది. పెన్షన్‌దారుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, అఖిల భారత రాష్ట్ర పెన్షనర్ల సమాఖ్య పిలుపుతో, ఆంధ్రప్రదేశ్ పెన్షన్‌దారుల సంఘం ప్రధానమంత్రికి ఒక వినతిపత్రాన్ని పంపేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో పెన్షన్‌దారుల సంక్షేమానికి అనేక చొరవలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో స్పందించి కేంద్రం దిశానిర్దేశం చేసిన చట్టాల వల్ల రాష్ట్ర పెన్షన్‌దారులకు తలెత్తిన సమస్యల పరిష్కారానికి అండగా నిలవాలని పెన్షన్‌దారులు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి చేసిన విజ్ఞప్తి లేఖలో పెన్షనర్లకు 12వ పీఆర్‌సీ అమలు, 35 శాతం మధ్యంతర భృతి, తగ్గించిన అదనపు క్వాంటం పెన్షన్ పునరుద్ధరణ, కమ్యుటేషన్ కాల పరిమితి 15 నుంచి 11 సంవత్సరాలకు తగ్గించడం వంటివి ఉన్నాయి. అలాగే ప్రభుత్వ ఉత్తర్వులు నెం.315లో మార్పులు చేసి కుటుంబ పింఛను అమలులో న్యాయం చేయడం, యూజీసీ స్కేల్స్‌లో సేవ చేసిన వారికి హక్కుల అమలు, 10వ పీఆర్‌సీ నిర?యించిన మేరకు అంత్యక్రియ ఖర్చులు కొనసాగించడం, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లులు వెంటనే చెల్లించడం, వేతన సవరణ బకాయిలు, కరువు ఉపశమనం బకాయిలు విడుదల చేయడం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పూర్తిగా చెల్లించడం వంటివి ఉన్నాయి. పెన్షన్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని ఆరోగ్య బీమా కార్డులు అందరికీ పరిమితుల్లేకుండా జారీ చేయాలని కూడా కోరారు. దేశ నిర్మాణానికి ప్రధాన శక్తిగా పని చేసిన పెన్షన్‌దారుల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి, వారికి సరైన న్యాయం చేయాలి.

# మద్యం మత్తులో యువకుల హల్‌చల్



ఇంటి ముందు ఎందుకు గొడవ చేస్తున్నారని ప్రశ్నించినందుకు గాను మద్యం మత్తులో ఉన్న యువకులు ఓ వ్యక్తిపై బీరు బాటిళ్లతో దాడి చేసిన సంఘటన సోమవారం అర్ధరాత్రి గాజువాక బీసీ రోడ్డు ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బీసీ రోడ్డులో నివాసం ఉంటున్న జీవన్‌కుమార్ తమ ఇంటి ముందు కారు పార్కు చేశారు. సోమవారం అర్ధరాత్రి ఒంటిగంటప్పుడు కొంతమంది యువకులు ఆ కారు వద్ద పెద్దగా అరుస్తూ గొడవ పడుతున్నారు. దీంతో జీవన్‌కుమార్ ఇక్కడెందుకు గొడవ చేస్తున్నారని, వెళ్లిపోండని చెప్పి ఇంట్లోకి వెళ్లిపోయారు. అయితే కొంత సమయం తరువాత పలువురు యువకులు జీవన్‌కుమార్ ఇంటి గోడ ఎక్కి తద్వారా పైఅంతస్థుకు చేరుకుని పూల కుండీలను విరగ్గొట్టడంతో పాటు తలుపులు కొట్టడంతో జీవన్‌కుమార్ బయటకు వచ్చారు. ఆ సమయంలో గాజువాక ప్రాంతానికి చెందిన దనాల అప్పలరాజు (21), మజ్జి వెంకటరమణ (22), షేక్ బషీర్ (19), మోహన్ కార్తీక్ (21)లు బీరు బాటిళ్లతో జీవన్‌కుమార్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కిందనున్న మరో ఏడుగురు పెద్దగా కేకలు వేస్తూ జీవన్‌కుమార్‌ను కిందకు తీసుకురావాలని, చంపేస్తామని అరిచారు. అయితే ఆ అరుపులకు స్థానికులు అక్కడకు చేరుకోవడంతో అందరూ పారిపోయారు. కుటుంబ సభ్యులు జీవన్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు 11మందిని అరెస్టు చేశారు. అర్ధరాత్రి వేళ మద్యం మత్తులో స్థానికులను భయభ్రాంతులకు గురిచేసిన యువకులపై రౌడీషీట్ తెరుస్తామని పోలీసులు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా మున్సిపాలిటీలు కావడంతో తగ్గిన ఎంపీటీసీ స్థానాలు

**71 జీపీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో తగ్గిన 44 స్థానాలు**

**31 జెడ్?పీలు, 566 ఎంపీపీలు, అంతే సంఖ్యలో జెడ్?పీటీసీలు**

**తాజాగా ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుచేయాలి.**

**త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 15 : రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీసీ స్థానాలు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటుచేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ (ఎంపీటీసీ) డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.




**తగ్గిన ఒక జిల్లా పరిషత్** గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ (జెడ్.పీ.) స్థానం తగ్గిపోయింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల ప్రక్రియ నుంచి ఈ జిల్లా ఔట్ అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పీ.ఆర్. అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

**తేలిన పంచాయతీలు, వార్డుల లెక్క.** రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీవల నల్గొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీలలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది. అని అధికారులు తెలిపారు

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి బిగ్ షాక్..!

ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టు ఊహించని షాక్ ఇచ్చింది. లిక్కర్ స్కామ్ కేసులో దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసు విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో బిగ్ షాక్ తగిలింది. లిక్కర్ స్కామ్ కేసులో తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి అయితే, ఈరోజు ఆ పిటిషన్ పై కీలక నిర?యం తీసుకున్న ధర్మాసనం.. మిథున్ రెడ్డి బెయిల్ పిటీషన్ ను డిస్మిస్ చేసింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీంతో త్వరలో ఈ కేసులో మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆయన ఏ4.. బెయిల్ ఇవ్వొద్దు!** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డికి ముందస్తు బెయిల్ రాకుండా ఉండేలా వాదనలు వినిపించారు సీఐడీ/సిట్ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా. 2019 ఎన్నికలకు ఏపీలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ పూర్తిగా ఆన్లైన్ పద్ధతిలో ఉండి.. పారదర్శకతగా ఉండేదని, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని మాన్యువల్ పద్ధతికి మార్చిందని అన్నారు. ఈ విధానం అమలు వెనక మిథున్ రెడ్డి కీలకంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ నిర?యం ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.3,500 కోట్ల నష్టం జరిగిందని సిట్ అధికారుల విచారణలో తేలిందని.. ఇప్పుడు ఈ కేసు తుది దశకు వచ్చిందని.. ఈ సమయంలో ఈ కేసులో ఏ4గా ఉన్న మిథున్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడం ద్వారా సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని.. ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని న్యాయమూర్తిని కోరారు. సిద్ధార్థ లూథ్రా వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# పార్టీలు, ఎన్నికల విధానాల్లో మార్పులపై టీడీపీ కీలక సూచనలు

కేంద్ర ఎన్నికల సంఘం తీసుకువస్తున్న సంస్కరణలపై పలు కీలకమైన సూచనలని తెలుగుదేశం పార్టీ (%వశ్రీబస్త్రబ ణవయిఎౌఖుతీఎ%) చేసింది. ఈసీతో ఇవాళ(మంగళవారం, జులై 15) ఆరుగురు సభ్యుల టీడీపీ బృందం ఢిల్లీలో భేటీ అయింది. టీడీఎల్పీ నేత లావు శ్రీకృష? దేవరాయలు నేతృత్వంలో ఈసీ అధికారులని టీడీపీ నేతలు కలిశారు. టీడీపీ బృందంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, బైరెడ్డి శబరి, నేతలు కూన రవికుమార్, జ్యోత్స్న ఉన్నారు. కేంద్ర ఎన్నికల సంఘానికి ఓ లేఖను టీడీపీ బృందం అందజేసింది. ఈవీఎంలపై ఓటర్ల జాబితా పరంగా టీడీపీ నేతలు కీలక సూచనలు చేశారు. సీజీఏ ఆధ్వర్యంలో వార్షిక తృతీయ పక్ష ఆడిట్ నిర్వహించింది. పార్టీలు, ఎన్నికల విధానాల్లో మార్పులతో పాటు పలు అంశాలపై చర్చించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని ఈసీ తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు - జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని లావు శ్రీకృష?దేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలుచేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష?దేవరాయలు కోరారు.

# ఆయుధాలు ఇస్తే నువ్వు నేరుగా మాస్కోపై దాడి చేయగలవా?: జెలెన్ స్కీని అడిగిన ట్రంప్!

## ఇటీవల ట్రంప్-పుతిన్ మధ్య ఫోన్ కాల్ సంభాషణ

## ట్రంప్ ప్రతిపాదనకు నో చెప్పిన పుతిన్!

## అనంతరం జెలెన్ స్కీతో ట్రంప్ కీలక చర్చలు!

ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా శాంతి మంత్రం జపించిన ట్రంప్... ఇకపై రష్యాను ఒత్తిడిలోకి నెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి. జులై 4న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో జరిగిన ఒక ప్రైవేట్ సంభాషణలో, అవసరమైన ఆయుధాలు అందిస్తే మాస్కో మరియు సెయింట్ పీటర్స్‌బర్గ్‌లతో సహా రష్యా లోపల దాడులను తీవ్రతరం చేయగలరా? అని ట్రంప్ ప్రశ్నించినట్లు ఓ కథనం వచ్చింది. ఆ కథనం ప్రకారం... రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ ఫోన్ కాల్ సంభాషణ తీవ్ర నిరాశాజనకంగా ముగిసిన తర్వాత జెలెన్ స్కీతో ఈ చర్చ జరిగింది. కాల్పుల విరమణ చర్చలకు రష్యా నిరాకరించడంపై అమెరికాలో పెరుగుతున్న అసంతృప్తిని ఇది సూచిస్తోంది. రష్యాను నేరుగా ఎదుర్కోవడానికి వెనుకడుగు వేస్తారన్న ట్రంప్ మునుపటి అభిప్రాయానికి ఇది భిన్నమైన వైఖరిగా భావిస్తున్నారు. రష్యన్లకు ఏదో విధంగా బాధ కలిగించి, వారిని చర్చలకు రప్పించడమే ట్రంప్ కొత్త వ్యూహమని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా దీర్ఘ శ్రేణి ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తుందా లేదా అనేది స్పష్టంగా తెలియకపోయినా, రష్యా భూభాగంపై మరింత దూకుడు దాడులకు పాశ్చాత్య దేశాలు, మరియు అమెరికా విధాన రూపకర్తలలో మద్దతు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌కు కొత్త ఆయుధాలను అందిస్తామని ట్రంప్ బహిరంగంగా ప్రకటించడం, అలాగే 50 రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యా ఎగుమతుల కొనుగోలుదారులపై ఆంక్షలు విధిస్తామని బెదిరించడం వంటి పరిణామాలు మాస్కో మొండి వైఖరి కారణంగానే చోటుచేసుకున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.




# జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు...

## భూసేకరణను అడ్డుకోవాలని వినతి

## కరేడు భూముల్లో సోలార్ పరిశ్రమ

## ఇటీవలే భూసేకరణకు నోటిఫికేషన్ జారీ

## తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. "రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పుకున్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడదన్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు"అని వివరించారు.



# బైకు దొంగల అరెస్టు

త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐ శేషయ్య సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితులు షేక్ బాబ ఫకృద్దీన్ (అన్నమయ్య జిల్లా), షేక్ దాదాపీరా (అన్నమయ్య జిల్లా), హనీఫ్ (కడప)లను అరెస్టు చేశామన్నారు. వారు తెలిపిన వివరాల మేరకు... గూడూరుకు చెందిన చంద్రకుమార్ మే 22వ తేదీన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. పార్కింగ్‌లో ఉంచిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 23 మోటారు సైకిళ్లను, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కర్నూలు, నంద్యాల, గుంతకల్లు, హైదరాబాదు, నార్పల, అనంతపురం జిల్లాల్లో పలు బైక్ చోరీలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. సుబాన్, షాపీర్ అనే నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



# ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అఖిలపక్ష సమావేశం

# హాజరైన టీడీపీ నాయకులు






## ఎన్నికల విధానాల్లో సంస్కరణ, ఓటరు జాబితాల్లో సంస్కరణలపై చర్చ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన ఈసీ

## సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఢిల్లీ వచ్చి సమావేశంలో పాల్గొన్న టీడీపీ బృందం

సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధానాల్లో సంస్కరణలు, ఓటరు జాబితా సవరణలపై చర్చించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఢిల్లీలో అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు యాదవ్, టీడీపీ ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందరరేగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లోని లోపాలను సరిచేయాలన్న ఎన్నికల సంఘం లక్ష్యాన్ని స్వాగతించారు. కేంద్ర ఎన్నికల సంఘంపై తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. ఓటరు గుర్తింపులో ఆధార్‌ను ఏకైక ఆధారంగా పరిగణించకూడదని సూచించిన టీడీపీ, 11 రకాల గుర్తింపు పత్రాలను అంగీకరించాలన్న ఎన్నికల సంఘం నిర?యాన్ని స్వాగతించింది. ఆధునిక సాంకేతికత వినియోగం, డూప్లికేట్ ఓట్ల తొలగింపు డూప్లికేట్ ఓటర్లను తొలగించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని పల్లా శ్రీనివాస రావు సూచించారు. ప్రతి ఓటరుకు ప్రత్యేక డోర్ నంబర్ కేటాయించడం ద్వారా డేటా చోరీని నిరోధించి, యూనిక్ ఓటర్ ఐడెంటిటీని స ృష్టించవచ్చని ఆయన పేర్కొన్నారు.

**పౌరసత్వ నిర్ధారణపై సుప్రీంకోర్టు తీర్పు ప్రస్తావన** ఓటరు జాబితా పరిశీలనలో ఎన్నికల సంఘానికి ప్రత్యేక హక్కులు ఉన్నప్పటికీ, పౌరసత్వ నిర్ధారణ వారి అధికార పరిధిలో లేదని, 1995 సుప్రీంకోర్టు లాల్ బాబు హుస్సేన్ కేసు తీర్పును ఆయన గుర్తు చేశారు. అభ్యంతరాలు లేవనెత్తిన వారే ఆధారాలు సమర్పించాలని, ఆధారాలు చూపలేకపోయినంత మాత్రాన ఓటర్ల హక్కును రద్దు చేయడం సరికాదని స్పష్టం చేశారు.

**బీహార్‌లో తొలగింపు ప్రక్రియపై ఆందోళన**

బీహార్‌లో ఓటర్ల తొలగింపు ప్రక్రియ కారణంగా గందరగోళం నెలకొందని, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం, ఆధార్ ఉన్నా ఇతర పత్రాలు లేని వారు ఎక్కువగా ఉండటం వల్ల నిజమైన ఓటర్లు తొలగింపుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో సుమారు 3 కోట్ల మంది ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం ఆర్టికల్ 326కు విరుద్ధమని, గుర్తింపు పత్రాలు లేని వారు భారతీయులేనని నిర్ధారించే బాధ్యత ప్రభుత్వ సంస్థలదేనని ఆయన అన్నారు.

**టీడీపీ సిఫార్సులు...** టీడీపీ తరఫున పల్లా శ్రీనివాస రావు, ఓటర్లకు అన్యాయం జరగకుండా న్యాయపరమైన, పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ముఖ్యంగా: డ్రాఫ్ట్ ఓటరు జాబితాలను అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలి. ఫీల్డ్ లెవెల్ అధికారుల నియామకంలో పారదర్శకతను నిర్వహించాలి వాలంటీర్ వ్యవస్థలు, మొబైల్ వాహనాలు, స్వఛ్ఛంద సంస్థల సహకారంతో పత్రాల సేకరణకు ప్రభుత్వం సహాయం అందించాలి. వాట్సాప్ హెల్ప్‌లైన్లు, వార్డు స్థాయి సమస్యా పరిష్కార విధానాలు సమర్థవంతంగా పనిచేయాలి.పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులను అన్ని దశల్లో భాగస్వామ్యం చేయాలి. ప్రతి పౌరుని ఓటు హక్కును కాపాడేందుకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలి. బూత్ లెవెల్ అధికారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.250 ప్రోత్సాహకాన్ని పెంచాలి. బూత్ లెవెల్ ఏజెంట్లు, బీఎల్వోలు సమన్వయంతో పనిచేస్తే పని మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతుంది. ఈ సమావేశంలో తెలుగుదేశం తరపున పల్లా శ్రీనివాస రావుతోపాటు పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీక ృష?దేవరాయలు, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, శబరి, కూన రవికుమార్, జ్యోత్స్న పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రేవంత్ రెడ్డి తెలంగాణ వాదన గట్టిగా వినిపించాలి!: బండి సంజయ్

### తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయదన్న బండి సంజయ్

### కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని వ్యాఖ్య

### ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరగనున్న సమావేశంలో తెలంగాణ వాణిని బలంగా వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపు వచ్చింది. రేపు ఈ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం చేయదని ఆయన అన్నారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని ముఖ్యమంత్రి వివరించాలని సూచించారు. కరీంనగర్‌లో పర్యటించిన బండి సంజయ్ మాట్లాడుతూ, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతమని తేలితే, కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. బీసీలలో ముస్లింలను కలపడం సరికాదని ఆయన అన్నారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించబోమని, కానీ బీసీల్లో ముస్లింలను కలిపితే మాత్రం అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలుపుతూ అన్యాయం చేస్తోందని, బీసీ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు.

## ఆదాయం వచ్చే వాణిజ్య పంటలు సాగుపై రైతులు దృష్టి సారించాలి.

## ఆయిల్ పామ్ ,కోకో తో పాటు అంతర్ పంటలు వేసుకుని రైతులు అధిక లాభాలు పొందాలి.

## సీతంపేట మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ 2025-26 కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇంచార్జ్ ,రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, రైతులు కలిసి సంయుక్తంగా మొక్కలనునాటూరు.

**ఏలూరు/దెందులూరుచీఫ్ బ్యూరో,జూలై 15:పల్లె వెలుగు** దెందులూరు మండలం సీతంపేట శివారు పంటపొలాలు మధ్యన మంగళవారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ 2025-26 కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఇంచార్జ్ మరియు రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఇంచార్జ్ మరియు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు ద ృష్టి సారించాలని పిలుపునిచ్చారు.దేశంలో వంట నూనెల వినియోగం పెరగడంతో విదేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహానికి చర్యలు చేపట్టిందన్నారు. ఏలూరు జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో పాటు ఎటువంటి భారీ పరిశ్రమలు లేవన్నారు. సాంప్రదాయ పంటలైన వరి తదితర పంటలకు ఆదాయం తగ్గిపోవడంతో పాటు తరచూ ప్రక ృతి వైపరీత్యాలకు లోనై రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఈ సందరరేలో ప్రక ృతి వైపరీత్యాలకు నష్టపోని మార్కెటింగు సమస్యలేని ఆయిల్ ఫామ్ సాగు రైతులకు మేలు చేస్తుందన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే వాణిజ్య పంటల సాగుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం ఎకరానికి సుమారు 50,000 రాయితీలు ప్రభుత్వ అందిస్తుందన్నారు. తోటలో అంతరపంటల సాగుకు అవకాశం ఉంటుందన్నారు.చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించారు.మొక్క నాటిన నాలుగో ఏడాది నుంచే ఉత్పత్తి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చున్నారు. రైతులు ఆయిల్ పామ్ సాగుపై ద ృష్టి సారించాలని కోరారు. అంతర పంటలతో కలిపి ఆయిల్ పామ్ సాగు వల్ల ఎకరాకు సుమారు రెండు లక్షల వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు.ప్రతి రైతుకు 50ఐ40 సైజు టార్పాఇన్లు ఖరీఫ్ పంట లోపుగా 50 శాతం సబ్సిడీతో అందిస్తామని తెలిపారు. ఫామ్ ఆయిల్ పంటలతో 300 రకాలు పైగా ఉపయోగాలు ఉన్నాయని, ఆయిల్ పామ్ , కోకో సాగుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి పెట్టిందని,ప్రతి రైతు ఆదాయాన్ని ఇచ్చే పంటల మీద ద ృష్టి పెట్టాలని జిల్లా ఇంచార్జ్ , రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు మండలంలో అనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు, ఈరోజు ఇన్చార్జి మంత్రిగా నాదెండ్ల మనోహర్ ఫామ్ ఆయిల్ మొక్కలను నాటారని సందరరేగా గుర్తు చేశారు. డెల్టా ప్రాంతంలో కూడా ఆయిల్ పామ్ , కోకో సాగుపై ప్రమోట్ చెయ్యాలని సూచించారు. ఆయిల్ పామ్ గెలలు కోసే సమయంలో నిరుపేదలు కరెంటు షాక్ గురై మరణిస్తున్నారని, పూర్తి సబ్సిడీతో గెలలు కోసే కరెంటు ప్రవహించని పరికరాలను అందించాలని అన్నారు. కాలువలు కట్టే సమయంలో ఆయిల్ పామ్ సాగుకు కనీసం నెలకు రెండు గాని మూడు తడులు పెట్టుకునే విధంగా సాగునీరు అందించాలని అన్నారు. ఫారెస్ట్ డెవలప్మెంటు కార్పొరేషన్ పరిధిలో వేలాది ఏకరాలు నిరుపయోగంగా ఉందని,ఆ భూమిని సన్న చిన్న కారు రైతులకు ఐదు ఏకరాలు చొప్పున లీజుకి ఇచ్చినట్లయితే వారు పంటలు పండించుకుంటారని, వారికి చక్కని ఆదాయం, ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అన్నారు. సీతంపేట పంట పొలాలలో డ్రోన్లు సాయంతో మందులు స్ప్రే చేస్తున్న విధానాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్,జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పరిశీలించారు. అనంతరం ఇటీవల విద్యుతాఘాతంతో మరణించిన కుటుంబానికి స్థానిక దాతలు అందించిన 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మ ృతుని కుటుంబ సభ్యులకు మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, విజయవాడ ప్రాంతీయ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి యస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా,వివిధ శాఖల మండల అధికారులు రైతులు,స్థానిక ప్రజలు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలి.



బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు

**కాకులమర్రి లక్ష్మణ్ బాబు-**

**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు జూలై 15:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరచి ఇక్కడ, శిలా పలకాల జోరులో తప్ప ఎక్కడ అభివ ృద్ధి కనబడడం లేదు

నిధులు లేవు అని ముఖ్యమంత్రి అంటుంటే,కోట్ల రూపాయల నిధులు తెచ్చిన అని స్థానిక ఎమ్మెల్యే మంత్రి అంటున్నారు. ఏక్కడ లేని విదంగా యూరియా, కాంప్లెక్స్ ఎరువుల కోసం రైతులు బారులు తీరుతున్నారు ముఖ్యంగా రైతంగానికి భారత దేశంలో ఎక్కడా లేనటువంటి కొత్త నిర్వచనం ఇచ్చినది కేసీఆర్. అనేకమంది నాయకులు రైతుల సమస్యలు పరిష్కరిస్తాం అని మాటలు చెప్పి కాలం ఎల్లదీశారు. మరీ నేటి కరెంట్ యొక్క వైఫల్యానికి ఎవరు కారణమో ఎందుకు జరుగుతుందటే ఎవరు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నాము. రైతులకు కరెంట్ ఇచ్చి, పెట్టుబడి సాయం కింద ఎకరాకు 10 వేల రుపాయలు పెట్టుబడి సాయం ఇచ్చి, మనం పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసినది.యూరియా కొరత ఇప్పుడు ఎందుకు ఏర్పడింది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆలోచన లేదు.ప్రభుత్వానికి ప్రక ృతి కూడా సహకరించడం లేదు ఈ రాష్ట్రానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన వెలావిశేషం ఏమోగానీ ఈ ప్రాంతంలో వర్షాలు పడటం లేదు. వ్యవసాయ రంగం బాగుపడితే రైతు ఆత్మహత్యలు ఆగుతాయి,రైతు ఆత్మహత్య ఆగితే తెలంగాణ ప్రాంత అభివ ృద్ధి జరుగుతుందనే సంకల్పం తోటి కార్యక్రమాలను కూడా చేయడం జరిగింది.

కానీ అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి గారు ఆయన ఆనాడు పార్టీ అధ్యక్షుడిగా అనేక హామీలు ఇచ్చిండు. ప్రభుత్వ అధికారులు ఒక పార్టీకి తొత్తులాగా ఎందుకు పనిచేస్తున్నారని ప్రశ్నించాల్సిన పరిస్థితి వచ్చింది. కాబట్టి ఇప్పటికైనా అధికారులు నిజాయితీగా నిష్పక్షపాతంగా చట్టాల్ని గౌరవించే విధంగా పనిచేయాలి. దుర్మార్గాలను ప్రశ్నించాలని తప్పకుండా ప్రజల పక్షాన ఉండాలని కోరుతూ. ఇక్కడున్న బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ రేపు జరగబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికలో విజయ బావుట ఎగురవేయాలని కోరుతున్నాం.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

**విజయవాడ చీఫ్ బ్యూరో జులై 15 పల్లె వెలుగు** వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%--%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- %షఙఙ.ఎటఎం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు. ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు.

జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జుఊూ%) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు.

# స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్

**తిరుపతి చీఫ్ బ్యూరో జులై 15 పల్లె వెలుగు**

నగరపాలక సంస్థ పరిధిలోని వినాయకసాగర్ లో 3.30 కోట్ల రూపాయలతో నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునిక ృష? మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2021లో స్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్మాణంతో పాటు 17.95 లక్షలతో టాయిలెట్స్ ను నిర్మించగా అవి మంగళవారం నుంచి అందుబాటులోకి వచ్చాయని అన్నారు. వాకర్స్ కోసం ఆప్కాస్ సంస్థ రెండు వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంటను ప్రారంభించామని అన్నారు. వినాయక సాగర్ ను సర్వాంగసుందరంగా తయారు చేస్తామని అన్నారు. తిరుపతిని అన్ని విధాల అభివ ృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ వినాయకసాగర్ లో అధునాతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ తిరుపతి వాసులకు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. చిల్డ్రన్, అడల్ట్ పూల్ ఏరియాలు వేరు వేరుగా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. 25 కి 21మీటర్ల పొడవు, ఆరు అడుగుల లోతు నుంచి 15 అడుగుల లోతుతో అధునాతన ఫిల్టరేషన్ తో స్విమ్మింగ్ పూల్ నిర్మించినట్లు ఆయన తెలిపారు. 20 రోజుల్లో స్విమ్మింగ్ పూల్ నిర్వహణ టెండర్ పిలవడంతో పాటు ప్రొఫెసనల్ కోచ్ ల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. వినాయకసాగర్ లో రోజు రెండు వేల మంది వాకర్స్ వాకింగ్ వస్తారని వారి దాహార్తి తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. మరో ఇరవై రోజుల్లో గ్లో గార్డన్ ప్రారిరేచనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో అనేక అభివ ృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా వినాయక సాగర్ కూడా సుందరంగా తీర్చి దిద్దామని అన్నారు.

# స్టాక్ మార్కెట్లలో నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్లలో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఈరోజు సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠ'నికి చేరడం వంటివి పాజిటివ్ సెంటిమెంట్ కు కారణమయ్యాయి. అన్ని రంగాల్లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com